RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 202 పేజీలు - 08 వెల - 02/- శనివారం 14 జూన్ 2025




# ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మోడీ



- ప్రమాద వివరాలపై అధికారులతో ఆరా
- ప్రధాని వెంట సిఎం భూపేంద్రపటేల్, రామ్మోహన్ నాయుడు
- ఘటనపై విమనాశ్రయంలో అధికారులతో సమీక్ష
- సీటు విరిగి ఎగిరిపడడంతో బతికిపోయా..?
- అంతా క్షణాల్లో జరిగిపోయింది
- ఎలా బతికానో ఆశ్చర్యంగా ఉంది
- మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి
- ఆస్పత్రిలో రమేశ్‌ను పరమార్శించిన ప్రధాని మోడీ



**అక్షర వేదం/అహ్మదాబాద్, జూన్ 13:** అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని ప్రధాని మోడీ పరిశీలించారు. ప్రమాద ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలిలో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, గుజరాత్ సిఎం భూపేందర్ పటేల్ కూడా ఉన్నారు.

మిగతావి 2లో

## ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు

# ప్రారంభం

- హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో పాఠశాలలు ఏర్పాటు
- పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యం
- విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా బోధన
- అందుకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్13:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా

మిగతావి 2లో



## 16న విచారణకు రండి

### - కెటిఆర్‌కు మరోమారు ఎసిబి నోటీసులు

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్13:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ మరోమారు నోటీసులు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఈనెల 16న సోమవారం ఉదయం పది గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. అయితే ఈ కేసుకు సంబంధించి గత నెల మే 28న విచారణకు హాజరుకావాల్సిందిగా మే 26వ తేదీన కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఆ సమయంలో

మిగతావి 2లో

### తెలంగాణలో మరో ఐదు రోజులు

## భారీ వర్షాలు..!



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్13:** రాష్ట్రంలో నైరుతి రుతు పవనాలు మళ్లీ చురుకుగా మారాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా వానలు దంచికొడుతున్న సంగతి తెలిసిందే. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో మరో నాలుగు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ నెల 14న నిర్మల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి,

మిగతావి 2లో



## సిఎంను కలిసిన కొత్త మంత్రులు


### - అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిల కృతజ్ఞతలు

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్13:** మాదిగ సామాజిక వర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు సిఎం రేవంత్‌ను కలిసిన పలువురు కృతజ్ఞతలుతెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఆ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవలి మంత్రివర్గ విస్తరణలో అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలకు చోటు దక్కింది. అలాగే శాఖలను కూడా కేటాయించారు.

### ఎసిబి నోటీసులు ముమ్మాటికీ

# కక్షసాధింపే...

- యధేఛ్చగా దర్యాప్తు సంస్థల దుర్వినియోగం
- డైవర్షన్ పాలిటిక్స్ అమలుచేస్తున్న రేవంత్
- ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్13:** ఫార్ములా ఈ కార్ల రేసింగ్ వ్యవహారంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు మరోసారి విచారణకు రావాలని నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధింపే తప్ప మరొకటి కాదని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎంఎల్ఎ హరీష్‌రావు ఎక్స్ వేదికగా ఆరోపించారు. తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్ రెడ్డి దర్యాప్తు సంస్థలను యథేచ్ఛగా దుర్వినియోగం చేస్తున్నా రని అనడానికి కెటిఆర్‌కు ఇచ్చిన తాజా నోటీసు లే నిదర్శనం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయాలని నిరంతరం ప్రశ్నిస్తున్న కెటిఆర్ నైతిక స్థయిర్యాన్ని దెబ్బతీ సేందుకే రేవంత్ రెడ్డి నోటీసులు పంపించారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలల పాలనలో డైవర్షన్ పాలిటిక్స్‌ను అమలు చేస్తూ బిఆర్ఎస్‌ను బద్నామ్ చేసేందుకు ప్రయత్నిస్తు న్నారని చెప్పారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా రేవంత్ రాజకీయ అరాచకత్వం గెలిచే ప్రసక్తే లేదని, రేవంత్ రెడ్డి డ్రామా, డైవర్షన్ రాజకీయాలు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యాయని పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేసింగ్‌తో తెలంగాణ ప్రతిష్ట పెరిగిందని, పెట్టు-బడులు కూడా వచ్చాయని

మిగతావి 2లో

### ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా

# రైతు భరోసా ఆగదు

- రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి
- కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిన రేవంత్ రెడ్డి
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుంది
- ఖమ్మం పర్యటనలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**అక్షర వేదం/ఖమ్మం,జూన్13:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా రైతు భరోసా విషయంలో వెనుకడుగు వేయబోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం రఘునాథ పాలెం మండలంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పర్యటించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. రేగులచలక, కోయచెలక గ్రామాల్లో సీసీ రోడ్లు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కులగణన చేసిన దమ్మున్న నాయకుడు రేవంత్‌రెడ్డి అని అభివర్ణించారు. దేశమంతా పాదయాత్ర చేసి కులగణనకు ఆలోచన చేసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ చేసి మిగతా రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. దివంగత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పాలనలో దేశమంతా రూ. 70

మిగతావి 2లో

# సిఎం రేవంత్‌ను కలిసిన సిపిఆర్‌వో మల్సూర్

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్13:** సిఎం రేవంత్ రెడ్డికి కొత్తగా సీపీఆర్వో గా గుర్రం మల్సూర్ నియమితులయ్యారు. గతంలో అనేక కీలక పదవులు నిర్వహించిన మల్సూర్‌నాటి కేంద్రమంత్రి వేణుగోపాలాచారి వ్వవ పిఎస్‌గా కూడా పని చేశారు. తనను సిపిఆర్‌వోగా నియమించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం మల్సూర్‌ను అభినందించారు. ఇప్పటి వరకు సిపిఆర్‌వోగా పనిచేసిన అయోధ్యారెడ్డి సమాచార కమిషనర్‌గా నియమితులయ్యారు.

# 16న విచారణకు రండి

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. విదేశీ పర్యటన ముగిసిన తర్వాత విచారణకు హాజరువుతానని ఏసీబీకి మాజీ మంత్రి సమాచారం ఇచ్చారు. దానికి అంగీకారం తెలిపిన ఏసీబీ.. తాజాగా మరోసారి కేటీ-ఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

# తెలంగాణలో మరో ఐదు రోజులు భారీ వర్షాలు..!

(మొదటి పేజీ తరువాయి)

నారాయణపేట, గద్వాల్ జిల్లాల్లో అక్కడకక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 15న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో, 16, 17 తేదీల్లో ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో, 18న ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వర్షాలు కురిసే సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.


# దళితులపై అక్రమ కేసులు దారుణం

### - జైలులో ములాఖత్‌లో పరామర్శించిన ఎంపి కొండా

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్13:** దళితులపై రేవంత్‌రెడ్డి సర్కారు అక్రమ కేసులు నమోదు చేసి జైళ్లకు తరలించడం అన్యాయమని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగర శివారు మైలార్‌దేవ్‌పల్లి పరిధి అత్తాపూర్‌లోని స్థానికులపై పెట్టిన అక్రమ కేసులపై పార్లమెంటు-లో ప్రస్తావించనున్నట్లు- తెలిపారు. మూడు రోజుల క్రితం జంతు కళేబరాలను వాంబే కాలనీలోని దళిత వాడకు తరలిస్తుండగా కొందరు యువకులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు సుమారు 21 మందిని అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈక్రమంలో చంచల్‌గూడ జైలులో ఉన్న హిందూ దళిత కార్యకర్తలను కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ములాఖత్ ద్వారా పరామర్శించారు. దళిత వాడలో జంతు వ్యర్థ పదార్థాలను వేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులపై పార్లమెంటులో ప్రస్తావించడమే కాకుండా జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను కలుస్తామన్నారు

# ఎసిబి కేసుల్లో నిజాలు తేలుద్దామా..?

- లై డిటెక్టర్ పరీక్షకు సిఎం రేవంత్ సిద్ధమా
- ఎక్స్ వేదికగా సవాల్ విసిరిన బిఆర్ఎస్ నేత కెటిఆర్



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్13:** సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైరయ్యారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. ముఖ్యమంత్రి ప్రజల దృష్టి మరల్చేందుకు పూటకో వేషం వేస్తున్నాడు.. రోజుకో కుట్ర చేస్తున్నాడు. ఫార్ములా ఈ రేసు నిర్వహణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం, బ్యాంకు ద్వారా పంపిన 44 కోట్ల రూపాయలు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ అకౌంట్ లోనే ఉన్నా, వాటిని వెనక్కి రప్పించడం చేతకాని ముఖ్యమంత్రి మరోసారి ఏసీబీ నోటీసులు పంపాడు. చట్టాలను గౌరవించే పౌరుడిగా, తప్పకుండా సోమవారం ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరవడంతోపాటు-.. విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తానని మాటిస్తున్నాను. అయితే, పదేళ్ల క్రితం నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న నల్లబ్యాగుతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్ రెడ్డి కేసు కూడా ఇదే ఏసీబీ పరిధిలో పెండింగ్‌లో ఉంది. ఇద్దరిపై కూడా ఏసీబీ కేసులున్న నేపథ్యంలో.. ఇద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు జడ్జి సమక్షంలో లైవ్ టెలివిజన్ సాక్షిగా లై డిటెక్టర్ టెస్టును ఎదుర్కొనే దమ్మూ, ధైర్యం ఈ పిరికి ముఖ్యమంత్రికి ఉన్నదా? అని ప్రశ్నించారు. ఓవైపు మీ దివాళాకోరు విధానాలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అని ఓ ముఖ్యమంత్రిగా నిస్సిగ్గుగా మీ అసమర్థతను చాటుకుంటున్న ఈ తరుణంలో.. విచారణల కోసం ప్రజాధనాన్ని వృధా చేయడం మానుకుని, వెంటనే లై డిటెక్టర్ టెస్టుకు సీఎం రేవంత్ సిద్ధం కావాలని పేర్కొన్నారు. కేటీఆర్‌కు తాజాగా ఏసీబీ నోటీ-సులు జారీ చేసింది. ఫార్ములా ఈ కారు రేసు కేసులో జూన్ 16న విచారణకు హాజరు కావాలంటూ నోటీసుల్లో పేర్కొంది. ఆ నోటీసులపై కేటీఆర్ స్పందించారు.

# ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

అక్క వీరంతా కలియతిరిగి ప్రమాద తీరును పరిశీలించారు. విమానం కుప్పకూలిన ఆనవాళ్లను మోడీ నిశితంగా పరిశీలించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన తర్వాత మోదీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు. అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ మోదీ మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు. అనంతరం ఈ ప్రమాదంపై మోదీ స్పందించారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలననంటూ విచారం వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ వేదనను మాటల్లోనే చెప్పలేమని అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని తెలిపారు. మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపాణీ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఇక, ఈ విమానం బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయంపై కూలిన సంగతి తెలిసిందే. దీంతో అందులోని 24 మంది మృత్యువాత పడ్డారు. విమానంలో 169 మంది భారత పౌరులు కాగా.. 53 మంది బ్రిటన్‌వాసులు, ఇతర విదేశీయులు ఉన్నారు. అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావద్దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలపై ఏఐ-171 విమానం కుప్పకూలడం తో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. జరిగిందేమిటో తెలుసుకునే లోపు అందరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజయుడుగా నిలిచారు. ఆ భయానక అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. విమానం కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సంతతికి చెందిన 40 ఏళ్ల బ్రిటిష్ పౌరుడు రమేష్ విశ్వాస్ కుమార్ రమేష్ చిగురుటాకులా వణికిపోయారు. ప్రస్తుతం ఆసుపత్రులో ఆయన చికిత్స పొందుతున్నారు. అకస్మాత్తుగా భవంతిలోకి విమానం దూసుకుపోయి పేలిపోయిందని, సెకండ్లలోనే అంతా జరిగిపోయిందని తెలిపారు. తన సీటు సమీపంలో భారీ డ్యామేజ్ జరిగిందని అన్నారు. సీటు ఊడిపోవడం తో పక్కకు పడడంతో తాను బతికానని అన్నారు. అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు- ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు. నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడం తో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది' అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు-చేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11-ఏ సీటు-లో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి.గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

# ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు- నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం రేవంత్ సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్‌ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ- ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు- కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు- బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. అందరికీ విద్యనుచేరువ చేయాలన్న లక్ష్యంతో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు- నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేఅవుట్ల లో ప్రజల అవసరాల కోసం కోటాయించిన స్థలాల్లో బడులు నిర్మించాలని ఆదేశించారు. గురుకులాల తరహాలో సౌకర్యాల కల్పనపై అధ్యయనం చేయాలని సూచించారు. డేస్కాలర్లకూ భోజనం, యూనిఫామ్, పుస్తకాల సరఫరాపై అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. పిల్లలకు కుటుంబం, సమాజంపై బాధ్యత తెలిసేలా కౌన్సిలింగ్ ఇప్పించాలని స్పష్టం చేశారు.

# ఎసిబి నోటీసులు ముమ్మాటికీ కక్షసాధింపే...

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. తెలంగాణ ప్రతిష్ట పెంచినందుకా కెటిఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం నోటిసుల ప్రతాపం..? అని ప్రశ్నించారు. 2000లో చంద్రబాబు ఫార్ములా వన్ కోసం కృషిచేసి నిర్వహించలేకపోయారని, అలాంటిది బిఆర్ఎస్ ప్రభుత్వం,కెటిఆర్ కృషి వల్ల ఫార్ములా వన్ వంటి ప్రతిష్టాత్మక రేస్‌ను భారతదేశానికి అందులోనూ హైదరాబాద్‌కి తీసుకొని వచ్చారని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తెలంగాణను మార్చేందుకు ఫార్ములా ఈ రేస్‌ను హైదరాబా ద్‌లో నిర్వహించి పెట్టు-బడులను ఆకర్షించారని, అమర్ రాజా వంటి కంపెనీలు పెట్టు-బడి పెట్టేందుకు ముందుకు వచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించి రాష్ట్ర పరువును, దేశ పరువును మంటకలిపిందని మండిపడ్డారు. అందాల పోటీ-తో లాభం లేదు కానీ రాష్ట్ర పరువు మాత్రం తీశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు, రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నందుకు కెటిఆర్‌కి ఎసిబి నోటీసులు ఇచ్చిందని స్పష్టమవు తున్నదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని రకాలుగా వేధించినా ఆయన వైఫల్యాలను ఎండగట్టడం మాత్రం బిఆర్ఎస్ ఆపదు అని హరీష్‌రావు స్పష్టం చేశారు.

# అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలి

### ● వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్13:** తెలంగాణలో జర్నలిస్టుల అక్రిడేషన్ల విధివిధానాలను వెంటనే ప్రకటించి, అర్హులైన వారందరికీ వీలైనంత త్వరగా కార్డులు ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఏడాది నుంచి ఈ అంశాన్ని తేల్చకపోవడం సమంజసం కాదన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పటిష్ఠమైన ఇన్సూరెన్స్, ఆసుపత్రులలో ఉచిత చికిత్స, ఆరోగ్య కార్డులు తదితర అంశాలతో పాటు- తెలంగాణ పాత్రికేయుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి త్వరలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు- సంజయ్ పేర్కొన్నారు. రైళ్లు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని, టోల్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబరులో దిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించి, ఈ అంశాలను ప్రధాని నరేంద్ర మోదీకి విన్నవిస్తామని చెప్పారు. జర్నలిజం ప్రింట్ మీడియా నుంచి మొదలై వివిధ రూపాలకు విస్తరించినందున పాత చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ ప్రక్రియలో పాత్రికేయులకూ భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, గెజిటెడ్ అధికారులకు కల్పించే సౌకర్యాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలన్నారు. ప్రస్తుతం దేశంలోని 16 రాష్ట్రాల్లో తమ పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తమ సభ్యులు ఉన్నారని సంజయ్ ఉపాధ్యాయ తెలిపారు. జాతీయ స్థాయిలో బీఎంఎస్‌కు అనుబంధంగా పనిచేస్తున్నామని, త్వరలో నేపాల్‌కు కూడా విస్తరించబోతున్నట్లు- వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అనిల్ దేశాయ్, సిద్ధిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కార్యదర్శి క్రాంతి, హైదరాబాద్ సిటీ- అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం-2020, మీడియా పాత్ర అనే అంశంపై డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు- డబ్ల్యూజేఐ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఉత్తమ జర్నలిస్టులకు పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు- చెప్పారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా రైతు భరోసా ఆగదు

(మొదటి పేజీ తరువాయి)

వేల కోట్లు రుణమాఫీ చేస్తే.. తెలంగాణలో రూ. 21 వేల కోట్లు- రుణమాఫీ చేశారని మంత్రి తుమ్మల గుర్తుచేశారు. ఇతర జిల్లాల వారు ఖమ్మంలో నివసించాలనే ఆలోచనలు వచ్చేలా ఖమ్మం నగరాభివృద్ధి జరుగుతోందని తెలిపారు. అధికార పార్టీ వారు సర్పంచ్‌లు.. ఎంపీటీసీ జెడ్పీటీసీలుగా ఎన్నికైతే ప్రజలకు చేరువ కావొచ్చని మంత్రి చెప్పారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన రాజకీయ లక్ష్యమని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు. రైతు సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయమని చెప్పారు. పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని అన్నారు. ప్రజాభిమానం ఉంటే పదవులు అవే దక్కుతాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతుల రుణభారం తగ్గించేందుకు పాత రుణాల మాఫీ పూర్తయ్యిందని మంత్రి తెలిపారు. రైతు బంధు పేరుతో గతంలో అన్ని పథకాలు ఆపేశారు. కానీ ఇప్పుడు అన్నింటినీ ఒక్కొక్కటిగా తీర్చు కుంటూ వస్తున్నాం. ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లోకి నేరుగా వెళ్లింది రూ.36,000 కోట్లని వెల్లడిం చారు. విత్తనాల విషయంలో నకిలీ విత్తనాలను అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పా రు. నకిలీ విత్తనాల విషయంలో పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఎరువుల విషయంలో షిప్ రాకపోవడం వల్ల ఇబ్బందులు వచ్చాయని చెప్పారు. యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. అన్ని జబ్బులకూ కారణం యూరియా. కేంద్రానికి కూడా సలహా ఇచ్చాను. యూరియా తగ్గిస్తే మన పంటలకు ప్రపంచ మార్కెట్ లో విలువ పెరుగుతుందని అన్నారు. డ్రై ల్యాండ్ పంటలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు-, గతంలో ఇచ్చినట్లే ఇప్పుడు కూడా మద్దతు ఇస్తామని చెప్పారు. తోటలు వేసిన రైతులకు కూడా రైతు భరోసా ఇచ్చే యోచనలో ఉన్నామన్నారు. పెంచిన మద్దతు మొత్తం రూ. 6,000. మునుపు రూ.5,000 ఇస్తే, ఇప్పుడు పెంచాం అని తెలిపారు.పామాయిల్ ఉత్పత్తిపై ప్రాముఖ్యత పెరుగుతోంది. కొణిజర్లలో రిఫైనరీ, సీడ్ గార్డెన్ ఏర్పాటు- అవుతుంది. ఇది దేశంలో ఎక్కడా లేనిది. వచ్చే సీజన్‌కు వెంసూర్, కొణిజర్ల ఫ్యాక్టరీలు సిద్ధం చేస్తాం అని వెల్లడించారు. తెలంగాణలో మినిమం గ్యారెంటీ- ప్రైస్ ఉండాలని కోరారు. దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలిసి ప్రధానిని కలిసి ఒత్తిడి తీసుకురాగలమని భావిస్తున్నాం అని తెలిపారు. తెలంగాణ వరి ఉత్పత్తిలో టాప్‌లో ఉందని గుర్తుచేశారు. కాళేశ్వరంపై ఈటల రాజేందర్ ఆరోపణలపై స్పందిస్తూ, కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు, కానీ అభివృద్ధి జరగాలని అన్నారు. అలాగే మార్కెట్ చైర్మన్ నియామకం ఎమ్మెల్యే పరిధిలో జరిగిందని పేర్కొన్నారు.

# మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్13:** పసిడి ప్రియులకు బ్యాడ్ న్యూస్.. రాకెట్ వేగంతో దూసుకుపోతున్న బంగారం ధరలు తాజాగా ఆల్ -టైమ్ రికార్డు స్థాయికి చేరుకున్నాయి. శుక్రవారం బంగారం ధరలు భారీగా పెరిగాయి. దీంతో తులం బంగారం ధర లక్ష రూపాయలు దాటింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,950 పెరగగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.2,120 పెరిగింది. దీంతో హైదరాబాద్ మార్కెట్ లో బంగారం ధరలు ఇలావున్నాయి. హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 92,950 చేరుకోగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,400కు పెరిగింది. దీంతో తొలిసారి గోల్డ్ రేటు- లక్ష రూపాయలకు చేరుకుంది. ఇక ఎపిలోని విజయవాడ, విశాఖపట్నంలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కేజీ వెండి ధరపై 1,100 రూపాయలు పెరిగి.. 1,20,000కు చేరుకుంది.

# తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి వినతి

- వడ్ల కొనుగోలు విషయంలో జరిగిన భారీ దోపిడీకీ వినతి పత్రంను అందజేసిన బి.ఆర్.ఎస్.రాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కో,ఆర్డినేటర్ కురువ పల్లయ్య



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 13:** ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ బైనపల్లి వడ్ల కొనుగోలు,కేంద్రంలో పక్క రాష్ట్రము నుండి వడ్లు తెచ్చి అమ్మిన నిజాలను ఆ ఊరు రైతులు సంతకాలు పెట్టిన వినతిపత్రం,ను కూడా సమర్పించడం జరిగింది. జిల్లాలో వడ్ల కొనుగోలు విషయంలో భారీ అవినీతి జరిగింది పలుమార్లు కలెక్టర్ దృష్టికి విన్నవించిన కూడా చర్యలు తీసుకోలేకపోయినారు. సెంటర్ నిర్వాహకులు అధికారులు కుమ్మక్కై తరుగు పేరు మీద భారీ దోపిడీ చేసి లక్షల రూపాయల్లో డబ్బులు దండుకున్నారు. ఒక క్వింటాం,కు 2,కేజీల తరుగు తీసి భారీ ఎత్తున అవినీతికి పాల్పడినారు. పక్క రాష్ట్రాలు ఏపీ నుంచి కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున వడ్లను తరలించి తెలంగాణలో కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు. అయిజ మండల పరిధిలోని,పులికల్ బైనపల్లి, రాజాపురం,కిసాన్ నగర్, వడ్ల కొనుగోలు కేంద్రం దగ్గర,పక్క రాష్ట్రం వడ్లను పట్టా పగులే పట్టించిన కూడా అధికారులు చూసి కూడా చర్యలు తీసుకోలేకపోయారు. ట్రాక్టర్ లోడ్ లు,లారీల లోడ్లు నాగలదిన్నె బ్రిడ్జి మీదుగా వచ్చిన వడ్లను,పట్టించిన కూడా అధికారులు చర్యలు తీసుకోలేకపోవడం అంటే ఇది తెలంగాణ రాష్ట్ర రైతులకు తీవ్రమైన అన్యాయం. అన్యాయం చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని మరియు అధికారుల పై,కూడా చర్యలు తీసుకోవాలి,అని కమిషన్ చైర్మన్,కి తెలిపారు.

# 4 కోట్ల 20 లక్షల రూపాయలతో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబు....





**అక్షర వేదం/పెద్దపెల్లి జూన్ 13:** శుక్రవారం పెద్దపల్లి పట్టణంలో పర్యటించిన రాష్ట్ర హౌసింగ్, రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు 4 కోట్ల 20 లక్షల రూపాయలతో నిర్మించే సమీకృత మార్కెట్ పనులకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు ఎలిగేడు మండలంలో నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్ ను మంత్రులు ప్రారంభించారు. పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా పోలీస్ స్టేషన్ లను మంత్రులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ సుధా చైర్మన్ కే నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ , ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 20 తేదీ వరకు విద్యార్థుల "రి - అడ్మిషన్లు"



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 13:** 2025 – 2026 నూతన విద్యా సం వత్సరంలో ఈ నెల 20 వ తేదీ లో పు రి – అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని పేర్కొంటూ శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జే.రవికుమార్ ఉత్తర్వులను జారీ చేశారని జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య అన్నారు. ఆయన శుక్రవారం విలేక రులతో మాట్లాడుతూ,మూడవ మ రియు ఐదవ సెమిస్టర్లు ఈ నెల 4 వ తేదీ నుంచి తరగతులు ప్రారం భమయ్యాయని గుర్తు చేస్తూ, మూ డు, ఐదు సెమిస్టర్ లలో ప్రమోట్ కాని విద్యార్థులు వెంటనే రి – అడ్మి షన్ తిసుకోవాలని,అందుకోసం 1,500 రూపాయల డిమాండు డ్రాఫ్ట్ ( డీ డీ) ను శాతవాహన యూని వర్సిటీ పేరు మీద తీయవలసి ఉం టుందని ఆయన విద్యార్థులకు సూచించారు."దోస్త్" ద్వారా కళా శాలలో బీ.ఏ,బీ.కాం (కంప్యూటర్) కోర్సులలో అడ్మిషన్ లు జరుగుతు న్నాయని,"దోస్త్" ద్వారా మూడవ దశ అడ్మిషన్ లు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయని ఆయన పే ర్కొన్నారు. ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణు లైన విద్యార్థులు కళాశాలలో సిబ్బందిని పని వేళ ల్లో సంప్రదించా లని ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కళా శాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, అకాడమిక్ కో– ఆర్డినేటర్ బిల్ల రా జేందర్,కామర్స్ హెచ్ ఓ డి ఏ మ నోజ్ కుమార్,బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు ముత్యాల రమేష్ పుట్టినరోజు వేడుకలు

**అక్షర వేదం/కోరుట్ల జూన్ 13:** టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి కార్యవర్గ సభ్యులు ముత్యాల రమేష్ పుట్టి నరోజు వేడుకలు ప్రెస్ క్లబ్ కార్యా లయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా, గౌర వ అధ్యక్షులు మాసుల ప్రవీణ్, గౌ రవ సలహాదారులు దాసం కిష న్ ,క్యాషియర్ మక్సూద్, జాయిం ట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, ఆ ర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయు ద్దీన్,కార్యవర్గ సభ్యులు పోనగాని మహేందర్,కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమ ద్,ముత్యాల రమేష్ , ఎండి అఫ్రో జ్,బాసెట్టి హరీష్ , విజయసాగర్, సభ్యులు బొల్లం రాజు,ఆదిల్ పా షా,ఏసవిని గణేష్ ,ఎండి అభిద్, ఓంకార్ శ్రీనివాస్ తదితరులు పా ల్గొన్నారు.






# మున్సిపాలిటీ అభివృద్ధికి నిధుల మంజూరు హర్షనీయం

- ప్రజా అభిప్రాయం మేరకే అభివృద్ధి పనులు
- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్

**అక్షర వేదం/రాయికల్ జూన్ 13:** రాయికల్ పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 15 కోట్ల నిధులను మంజూరు చేయడం హర్షనీయమని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని అంగడి బజార్లో మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ఏర్పడ్డ 18 మున్సిపాలిటీల అభివృద్ధికి అర్బన్ లోకల్ బాడీ పథకం కింద 270 కోట్లు నిధులను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించారని అన్నారు. కాగా రాయికల్ మున్సిపాలిటీకి 15 కోట్ల నిధులను మంజూరు చేశారన్నారు. గత ప్రభుత్వం రాయికల్ మున్సిపాలిటీ కేటాయించిన 25 కోట్ల నిధులను ప్రణాళిక లేకుండా పనులు చేపట్టారని విమర్శించారు. ప్రజల అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలే తప్ప అవసరంలేని పనులు చేపట్టడంతో నిధులు దుర్వినియోగం అయ్యా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన 15 కోట్ల నిధులను ప్రజా అభిప్రాయం మేరకు అభివృద్ధికి కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మహిళ అధ్యక్షురాలు తాటిపాముల మమత,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మ్యాకల అనురాధ,షర్మిల, లత,నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,ఎద్దండి దివాకర్,బత్తిని భూమయ్య, వాసం దిలీప్, షాకీర్,కడకుంట్ల నరేష్,మున్ను, షంషీర్, అశోక్,మోబిన్,రాకేష్ నాయక్, రాజేష్, సంతోష్, నరసింహారెడ్డి,రాజారెడ్డి,ఆనందం, లక్ష్మీనారాయణ,రవి,తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాలో మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి



**అక్షర వేదం/వనపర్తి ప్రతినిధి:** గోపాల్ పేట్ మండలం తాడిపత్రి గ్రామానికి చెందిన బీ అర్ యస్ పార్టీ నాయకులు సందీప్ తండ్రి కీ" శే.చకిలాల శ్రీశైలం బోర్ మెకానిక్ ఆకస్మిక గుండెపోటు తో గత వారం రోజుల క్రితం మరణించారు. ఇట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియ జేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గోపాల్ పెట్ మండలం, తాడిపత్రి గ్రామానికి చెందిన బీ అర్ యస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు రాజు నానమ్మ కీ" శే" పెంటమ్మ గత వారం అనారోగ్యంతో మరణించారు . ఇట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేసిన లిమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బాలరాజ్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ చంద్ర శేఖర్ శ్రీనివాస్ బాల్ రెడ్డి, మన్యం నాయక్, నాగరాజు శివ గిరి రాంబాబు నాయకులు శంకరయ్య, కృష్ణయ్య, రాజు భీముడు, ఉప్పరి గంగాపురి రాజు, నారాయణ, జ్యోతి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కుండీలలో టైర్లలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 13:** 100 రోజుల ప్రణాళికలో భాగంగా మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ పట్టణంలోని పదవ వార్డు,20వ వార్డులో వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధుల రాకుండా దోమల నివారణ కొరకు మురికి కా ల్వల పై స్ప్రే చేయడాన్ని మరియు వార్డులలో ఖాళీ ఉన్న కుండీలలో నిల్వ ఉన్న నీరును తొలగించటా న్ని టైర్ పంచర్ల దుకాణాలలో టై ర్లలో ఉన్న నీటిని తొలగించడాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ము న్సిపల్ కమిషనర్ టి మోహన్ మా ట్లాడుతూ దోమల బెడదను నివా రించేందుకు ప్రజల సహకారం అ త్యవసరం అని తెలిపినారు. ము న్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణం లోని పలు వార్డులలో తనిఖీలు ని ర్వహించిన సందర్భముగా అనేక ఇళ్ల వద్ద పూల కుండీలు,పాత టై ర్లు,కొబ్బరి చిప్పలు,నీటి కుండీలు వాటిలో నీరు నిలిచిపోయి దోమల లార్వా వృద్ధికి అనుకూలమైన వా తావరణం నెలకొందని ఆయన గు ర్తించారు. కూలర్లు కుండీలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి కుం డీలలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటి కప్పుడు తీసివేయాలి మీ పరిసరా లలో పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సంక్రమించే డెంగ్యూ,మలే రియా,చికెన్ గున్యా వంటి వ్యాధు లు రాకుండా కాపాడుకోవచ్చు అని తెలపటం జరిగింది. ఈ కార్యక్రమం లో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ము జీబ్ ,ఎండి నిజాం,అశోక్ ,నరేష్, న ర్సయ్య పారిశుద్ధ్య సిబ్బంది పా ల్గొన్నారు



# డబ్బ ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

**అక్షర వేదం/కోరుట్ల జూన్ 13:** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజక వర్గం ఇబ్రహీంపట్నం మండలం డబ్బ ప్రభుత్వ పాఠశాల లో శుక్రవారం ఘనంగా సా మూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం మ రియు బుక్స్,యూనిఫామ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డబ్బా ప్రభు త్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయు లు తనుగుల రమేష్,అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాల చైర్మన్ లింగంపల్లి లక్ష్మి,తాజా మాజీ ఎం. పి టీ. సి దేశెట్టి శాంతా– జీవ న్ ,డబ్బ గ్రామ వి. డి. సి అధ్యక్షులుజనా శంకర్,ఉపాధ్యాయులు మండలోజు అ శోక్,అల్లకట్టు సత్యనారాయణ, చిలు ముల రాజేష్,ఆడెపు నరేష్, అల్లాడి హరి ప్రసాద్,వేముల నర్సయ్య,అంగ న్వాడీ టీచర్ సుందరగిరి గంగామణి, మ హిళా సంఘం అధ్యక్షులు గౌతమి, చా మంతి, మేరీ,తల్లి –తండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

# మెట్ పల్లిలో భూ భారతి కార్యక్రమం



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 13:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి భూ భారతి కార్యక్రమం శుక్రవారం మెట్ పల్లి పట్టణంలో భూ భా రతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణానికి సంబంధించిన ప్రజలు తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖా స్తులు మరియు ఫిర్యాదులు ఎమ్మార్వో కి ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లిం గం ,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు ఎర్రో ళ్ల హనుమండ్లు,యమ రాజయ్య, పట్ట ణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ మరియు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పుల్లూరు వెంకటేష్, బొడ్ల ఆనంద్, మరియు పట్టణానికి చెం దిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పాల్గొ నడం జరిగింది

# పెద్దపల్లి జిల్లా బీసీ డైరెక్టర్‌గా కైలాసకోటి శ్రీనివాస్

**అక్షరవేదం/గోదావరిఖని:జూన్13:** ఆమెన్ జస్టిస్ ఫర్ సిటిజెన్ హ్యూమన్ రైట్స్ అండ్ వరల్డ్ సోషల్ పీస్ కౌన్సిల్ పెద్దపల్లి జిల్లా డైరెక్టర్ గా గోదావరిఖనికి చెందిన కైలాసకోటి శ్రీనివాస్ ని నియమిస్తూ శుక్రవారం జాతీయ ఛైర్మెన్ డా" ఉల్లెంగా నాగరాజు నియామక పత్రం జారీ చేశారు. ఈ సందర్భంగా డా " ఉల్లెంగా నాగరాజు మాట్లాడుతూ... ఈ మధ్య కాలంలో మానవ హక్కుల ఉల్లంఘనలు అడుగడుగునా జరుగుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, వాటి ఉపయోగాలు తెలుసుకోవాలన్నారు. కుల, మత, వర్గ, వర్ణ, రాజకీయ, లింగ వివక్ష లేకుండా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం అందరూ సమానులే అన్నారు. ఏ అధికారి కానీ, ప్రజా ప్రతినిధులు కానీ ప్రజల హక్కులకు భంగం కలిగించకుండా తమ విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. వ్రాత పూర్వకంగా తమకు ఎవరైనా ఫిర్యాదులు ఇస్తే వాటిని జాతీయ మానవ హక్కుల కమీషన్, ఢిల్లీలో కేసు నమోదు చేయించడం జరుగుతుందన్నారు. బాధితులకు త్వరతగతిన న్యాయం జరిగేందుకు మానవ హక్కుల కమీషన్ దోహద పడుతుందని నాగరాజు తెలిపారు. కైలాసకోటి శ్రీనివాస్ మాట్లాడుతూ... తన పై నమ్మకంతో ఇంతటి గొప్ప బాధ్యతలు అప్పగించిన జాతీయ ఛైర్మెన్ డా. ఉల్లెంగా నాగరాజు, తెలంగాణ స్టేట్ డైరెక్టర్ ఆకుల స్వామి, పెద్దపల్లి జిల్లా చైర్మన్ పుల్లూరి నర్సింగ రావు కి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. భారత రాజ్యాంగానికి, సంస్థ నియమ, నిభందనలకు కట్టుబటి ప్రజలకు, భాధితులకు అండగా ఉండి, సమ సమాజ స్థాపనకు కృషి చేస్తానని హామీ ఇచ్చి ప్రమాణం చేశారు.





## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**అక్షర వేదం/వనపర్తి :**ప్రజా ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిందంటే మాట తప్పకుండా నిలబెట్టుకుంటుంది అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లు పేదలకు అందిస్తున్నామని వనపర్తి శాసనసభ్యులు తూడిమేఘా రెడ్డి అన్నారు.గత బిఆర్ఎస్ పాలనలో మాట ఇచ్చి పేద ప్రజలను మోసం చేశారని ఈనాడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలనలో ఇల్లు లేని పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం పేద ప్రజల కళ్ళల్లో సంతోషం చూస్తున్నానని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేటు బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు




**అక్షర వేదం/జైపూర్ జూన్ 13:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పౌనూర్ గ్రామపంచాయతీ లోని ఎం పీ పీ ఎస్ ప్రధానోపాధ్యాయరాలు లలిత, నాగమణి ప్రైవేట్ బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దని అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జైపూర్ మండలం పౌనూర్ గ్రామంలో బడి పిల్లలకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు లలిత మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, వారానికి మూడు గుడ్లు, రాగిజావ, అహ్లాదకరమైన వాతావరణం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన అందించబడుతుందన్నారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత, అసిస్టెంట్ నాగరాణి, తాజా మాజీ సర్పంచ్ జాడి.సారయ్య, మంతెన సతీష్, పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు పి.సికిందర్, కొంగ సతీష్, ఎం డి ఎం సిబ్బంది, ఏ ఏ పీ సీ వి వో, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిర్జాదిగూడలో వ్యక్తి అదృశ్యం

**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి,మేడిపల్లి, పిజ్జాదిగూడ, జూన్13:** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యం సంఘటన చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాషకర్ల వెంకటేశ్వర్లు తండ్రి రాఘవులు వయస్సు: (64)సంవత్సరాలు,వృత్తి : హౌస్ హెూల్డ్ కుమార్తెతో రాయంచ ఎన్ క్లే, పిర్జాదిగూడ నందు నివసిస్తున్నారు. తేదీ 03.06.2025 ఉదయం 10:00 గంటలకు వెంకటేశ్వర్లు తన కూతురికి ఇంటి నుండి బయటకు వాకింగ్ వెళ్తున్నానని చెప్పి వెళ్లిపోయాడు ఈరోజు వరకు ఇంటికి తిరిగి రాలేదు అని తన కూతురు పిర్యాదు మేరకు ఇట్టి విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ గోవింద్ రెడ్డి తెలిపారు.



# కంపెనీ దవాఖానాలో సమస్యల పరిష్కరించండి: సిఐటియు

**● సింగరేణి సంస్థలో పనిచెస్తున్న ఉద్యోగులు, కార్మికులు వారి కుటుంబ సభ్యులు హాస్పిటల్ వెళ్ళినప్పుడు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సమస్యలు పరిష్కరించాలని సిఐటియు అధ్యక్షులు రాజారెడ్డి డిమాండ్**






**అక్షరవేదం/గోదావరిఖని: జూన్13:** ఆర్జీ వన్ లోని ప్రాంతీయ సింగరేణి ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎసింఓ కు వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై రాజారెడ్డి మాట్లాడుతూ.. డిస్పెన్సరీలలో రక్త పరీక్షల కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. బిపి షుగర్ అని పిఎంఈ కార్మికులను ఫిట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పెరిగిన ధరలకు అనుగుణంగా నిమ్స్ టారిఫ్ రెట్లు పెంచాలి, కార్మికులకు అక్రమ మెడికల్ రికవరీలు ఆపాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ మిషన్లు, చిన్నపిల్లలకు ఇంక్యూబేటర్లు ఏర్పాటు చేయాలని, డిస్పెన్సరీ, ఏరియా ఆసుపత్రులలో ల్యాబ్ టెక్నీషియన్లు, ఎక్స్ రే టెక్నీషియన్లు, స్కావెంజర్లు ఇతర పారామెడికల్ సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. పేషెంట్లను రిఫరల్ చేసినప్పుడు కంపెనీ అంబులెన్స్ లో పంపించాలన్నారు. గతంలో స్పెషలిస్ట్ డాక్టర్లను ప్రతివారం విసిటింగ్ పద్ధతిని కొనసాగించాలి. డిస్పెన్సరీలలో బెడ్ల సంఖ్యను పెంచాలి. ఎల్1 మందులు కాకుండా నాణ్యమైన మందులు సప్లై చేయాలి. రిటైర్డ్ కార్మికులకు 3 నెలలకు సరిపడా మందులు ఇవ్వాలి. రిఫరల్ వ్యవస్థను మెరుగుపరచాలి, రిఫరల్ వెళ్లే ఆసుపత్రులలో జనరల్ వార్డు కాకుండా స్పెషల్ వార్డు సౌకర్యం కల్పించాలన్నారు. రిఫరల్ కార్మికులతో పాటు డిపెండెంట్ కు బస్సు చార్జీలు కాకుండా కారు చార్జీలు చెల్లించాలి. ప్రతి ఏరియా ఆసుపత్రిలో క్రచ్ ఏర్పాటు చేయాలి. ఆసుపత్రి సిబ్బందికి దుస్తులు మార్చుకునేందుకు రిఫ్రెష్ రూమ్ ఏర్పాటు చేయాలి. వార్డుబాయులు రిఫరల్ కేసులకు వెళ్లినప్పుడు పాత పద్ధతిలో వలె ఓడి సిస్టం కొనసాగించాలని, నర్సింగ్ సిబ్బందికి కోల్ ఇండియా మాదిరి 5000 డ్రెస్సింగ్ అలవెన్స్ ఇవ్వాలి. వర్షాకాలం సమయంలో డిస్పెన్సరీలలో నేబులైజర్లు, రక్త పరీక్షల కిట్లు అందుబాటులో ఉంచాలి. ప్రతీ అంబులెన్స్ లో ఫస్ట్ ఎయిడ్ పర్సన్ ను అందుబాటులో ఉంచాలి. ప్రతి గని పై అంబులెన్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందుబాటులో ఉంచాలి. ఏరియా ఆసుపత్రిలలో క్యాత్ లాబ్ సౌకర్యం కల్పించాలి, సంబంధిత డిస్పెన్సరీ మరియు ఏరియా హాస్పిటల్ లలో నాణ్యమైన వైద్యం అందించుట కొరకు నూతన ఎక్విప్మెంట్ తెప్పించి టెక్నీషియన్లను ఏర్పాటు చేసుకొని, డాక్టర్లను వైద్య సిబ్బందిని పర్మినెంట్ గా ఉండే విధంగా శాలరీ ప్యాకేజీ ఇచ్చి అగ్రిమెంట్ చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షుడు రాజారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి, మెండే శ్రీనివాస్, తోట నరహరి రావు, ఆసరి మహేష్, ఎస్కే గౌస్, జెల్లా గజేంద్ర, పి శ్రీనివాసరావు, రామన్న, నంది నారాయణ, వంగల శివరాం రెడ్డి, దుర్గాప్రసాద్, మునుకుంట్ల రామన్న, ఈ సాగర్, పెద్దపల్లి శశికిరణ్, శ్రావణ్, తిప్పారపు రాజు తదితరులు పాల్గొన్నారు,

# సిబిఎస్ఇ స్కూల్ ప్రారంభోత్సవ ఆహ్వానంలో అధికారపార్టీ ఆధిపత్యం....

**● సింగరేణి సి అండ్ ఎండీ, యూనియన్ నాయకులకు అవమానం....**

**● వాసిరెడ్డి సీతారామయ్య ఆరోపణ.....**

**అక్షర వేదం/8ఇన్ కాలనీ రామగుండం:జూన్ 13:** సింగరేణి సంస్థ సిబిఎస్ఇ స్కూల్ ప్రారంభోత్సవ ఆహ్వానంలో అధికారపార్టీ ఆధిపత్యం, సింగరేణి సి అండ్ ఎండీ, యూనియన్ నాయకులకు అవమానం జరిగిందని, సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఆరోపించారు. శుక్రవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సింగరేణి కార్మికుల పిల్లలకు చదువుల విషయంలో తలెత్తున్న ఇబ్బందులను ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గుర్తించి, సింగరేణిలో సిబిఎస్ఇ స్కూళ్లు ఏర్పాటు చేయాలని సి అండ్ ఎండీ బలరాంతో చర్చించడం జరిగిందని ఈ మేరకు మొదటగా గోదావరిఖనిలో, తర్వాత బెల్లంపల్లి రీజియన్ శ్రీరాంపూర్ లో ఒక సిబిఎస్ఇ స్కూల్ ఏర్పాటుకు అంకరీకరించి నేడు 8వ. కాలనీలో సిబిఎస్ఇ స్కూల్ ప్రారంభోత్సవం చేసుకుంటుందని, కానీ సొమ్ము సింగరేణిది, పెత్తనం ప్రభుత్వానిది అన్నట్లుగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.సింగరేణి కార్మికుల పిల్లల కోసం సింగరేణి సొమ్ముతో సిబిఎస్ఇ స్కూల్ ఏర్పాటు చేస్తే ప్రారంభోత్సవ ఆహ్వానం లో




మాత్రం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ల పేర్లను తాటికాయంత పెద్దగా వేసి సింగరేణి సి అండ్ ఎండీ, యూనియన్ నాయకుల పేర్లను చిన్నగా కింద వేయడాన్ని ఏఐటీయూసీ పక్షాన సీతారామయ్య తీవ్రంగా ఖండించారు.సింగరేణిలో అధికార పార్టీ ఆగడాలు మితిమీరి పోయాయని, పెద్ద అధికారులు తమ పదవిని కాపాడుకోవడానికి అధికార పార్టీకి తాబేదారులుగా మారారని ఆరోపించారు. జి.ఎం లు సిగ్గు లేకుండా ఫైల్స్ సంకలో పెట్టుకొని ఎమ్మెల్యే ల వద్దకు పరుగులు తీస్తున్నారని, ఇంతకుముందు సింగరేణి అధికారులతో పనిపడితే ఎమ్మెల్యే లే జిఎంల వద్దకు వచ్చి మాట్లాడేవారని చెప్పుకొచ్చారు. సింగరేణిలో ప్రతి పనికి అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యే లు తల దూర్చుతూ, అన్నింటి లోనూ తామే అంటున్నారని, అలాంటప్పుడు యూనియన్ లు ఎందుకు, గుర్తింపు సంఘం ఎందుకని ఆయన ప్రశ్నించారు. సింగరేణి అధికారులు తమ పదవులను కాపాడుకోవడానికి, అధికార పార్టీకి సింగరేణిని తాకట్టు పెట్టడం మానుకోవాలనీ, ఇది ఇలాగే కొనసాగితే కార్మికుల నుండి తిరుగుబాటు తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, శ్రీరాంపూర్ బ్రాంచి కార్యదర్శి బాజీసైదా, ఆర్జీ టూ బ్రాంచి కార్యదర్శి జీగురు రవిందర్, నాయకులు రంగు శ్రీను, కారంపూడి వెంకన్న, బలుసు రవి, దాసరి శ్రీనివాస్, ఆకునూరి శంకరయ్య, చెప్యాల మహేందర్ రావు, పడాల కనకరాజు, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్ తో పాటు ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య మహిళా కార్మికులకు ఉచిత హెల్త్ క్యాంప్

**● ఒక మార్పు అభివృద్ధికి మలుపు 100రోజుల ప్రణాళికలో భాగంగా**

**అక్షర వేదం/కోరుట్ల జూన్ 13:** మెట్‌పల్లి మున్సిపల్ కార్యాల యం లోని మెప్మా బిల్డింగ్ లో మ హిళా సంఘ సభ్యులకు మరియు పారిశుద్ధ్య మహిళా కార్మికులకు ప్ర జల ఆరోగ్య పరిరక్షణకు ఉద్దేశిం చిన ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహిం చబడింది.ఈ కార్యక్రమంలో అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించి, అ వసరమైన వారికి మందులను ఉచి తంగా అందజేశారు.ఈ హెల్త్ క్యాం ప్‌ను మెట్‌పల్లి మున్సిపల్ కమి షనర్ టి మోహన్ పర్యవేక్షించగా వైద్య సిబ్బంది మెట్ పల్లి మున్సి పల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ టి మోహన్ మాట్లాడుతూప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెం దుతుంది ప్రజలు తమ ఆరో గ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసు కోవాలనే ఉద్దేశ్యంతో ఈ హెల్త్ క్యాంప్‌లను ఏర్పాటు చేస్తున్నా ము అని కమిషనర్ అన్నారు.క్యాంప్‌లో అందించిన సేవలు: ఉచిత వైద్య పరీక్షలు సాధారణ వైద్య పరీక్షలతో పాటు,రక్తపోటు, మ ధుమేహం వంటి వ్యాధులకు పరీక్ష లు నిర్వహించారు.అన్ని రకాల రక్త పరీక్షలు రక్తహీనత,కొలెస్ట్రాల్, మూత్రపిండాల పనితీరు, కాలేయ పనితీరుతో పాటు డెంగ్యూ, మలే రియా వంటి వ్యాధులను గుర్తించ డానికి అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించారు.ఉచిత మందుల పంపిణీ ,వైద్యుల సూచనల మేర కు అవసరమైన మందులను రోగు లకు ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వాణి, డాక్టర్ అంజిత్ రెడ్డి,సానిటరీ ఇన్స్పెక్టర్ ర త్నాకర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,టిఎంసి సోమిడి శివ,ముజీ బ్,మహిళా సంఘం సభ్యులు పా రిశుద్ధ్య మహిళ కార్మికులు మరి యు మెడికల్ స్టాప్ పాల్గొన్నారు






# జై నడిగడ్డ యువత జోగులాంబ గద్వాల జిల్లా నూతన కమిటీ ఎంపిక

**● నూతన అధ్యక్షుడిగా,పల్లె రాజు నియామకం**

**● జిల్లా కమిటీతో పాటు మండలాల,కన్వీనర్ల ఎంపిక**

**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్ జూన్ 13:** జై నడిగడ్డ యువత జోగులాంబ గద్వాల జిల్లా నూతన కమిటీని ఇప్పటివరకు పని చేసిన జిల్లా చీఫ్ కో,ఆర్డినేటర్ రామక్రిష్ణ ముదిరాజ్ మరియు జిల్లా సమన్వయకర్తల ఆధ్వర్యంలో,గురువారం ఎంపిక చేశారు.శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి వెలసిన మల్దకల్,మండల కేంద్రంలో,ఈ నూతన కమిటీని ఎంపిక చేశారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన జై నడిగడ్డ యువత నాయకులు,సమావేశమై ఏకాభిప్రాయంతో నూతన జిల్లా కమిటీని ఎంపిక చేశారు. నూతనంగా ఎంపిక అయిన కమిటీ చేపట్టబోయే కార్యక్రమాలను సమావేశంలో చర్చించారు.మొదటి ప్రాధాన్యతగా విద్యా, వైద్యంతో పాటు సామాజిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. రాజకీయపరమైన అంశాలకు తావు లేకుండా సేవా భావంతో ముందుకు వెళ్లడానికి నిర్ణయించారు.రాజకీయపరంగా కాకుండా సేవాభావంతో పనిచేసే వారికే ఈ కమిటీలో అవకాశం కల్పించారు.జిల్లా కన్వీనర్,పల్లె రాజ్,మండల కన్వీనర్స్,గట్టు రమేష్,అయిజ నరేష్,మల్దకల్ మధు గౌడ్,వడ్డేపల్లి లక్ష్మణ్, రాజోలి గజేంద్ర,ఉండవెల్లి ప్రవీణ్, మనోపాడు శాంతకుమార్, ఇటిక్యాల శివ,ఎర్రవల్లి వెంకటేష్, యాదవ్,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి డాక్టర్ మహేందర్ యాదవ్,రామాంజనేయులు గౌడ్, బి.సి.శ్రీనివాస్,అశోక్ కుమార్, కురువ వీరేష్ ,బోయ సత్యం,మల్లి కార్జున్,తాటికుంట వీరేష్ నరసింహులు గౌడ్,మోహన్, రామాంజనేయులు,వీరన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కంపెనీలు ఆర్గనైజర్లు చేస్తున్న మోసాలను అరికట్టాలి

**● విత్తన పత్తి రైతులపై జరుగుతున్న అక్రమాలు దోపిడీలపై చర్యలు తీసుకోవాలి ● రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి రైతులతో కలిసి,వినతిపత్రం అందజేసిన ఎన్.హెచ్.పి.ఎస్.జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్**





**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి జూన్ 13:** జోగులాంబ గద్వాల జిల్లాలో తన పత్తి రైతులపై జరుగుతున్న అక్రమాలు మరియు దోపిడీలపై చర్యలు తీసుకోని రైతులకు న్యాయం చేయాలని రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి,కి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ రైతులతో కలిసి వినతిపత్రం అందజేసి రైతుల సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో సుమారు 40,వేల మంది రైతులు, 30,వేల ఎకరాలకు పైగా,విత్తన పత్తిని సాగుచేస్తూ రాష్ట్రంలోనే గద్వాల ప్రాంతం విత్తన బంగారంగా ప్రసిద్ధి చెందిన కేంద్రమని అన్నారు. సుమారు 20,కు పైగా కంపెనీలు రైతులతో విత్తన పత్తిని సాగు చేయిస్తున్నాయి.అయితే సదరు కంపెనీలు ఫౌండేషన్ సీడు,ను నేరుగా రైతులకు ఇచ్చి సాగు చేయించకుండా,మధ్యవర్తులను ఆర్గనైజర్ల,ను నియమించుకుని వారి ద్వారా రైతులతో విత్తనపత్తిని పండిస్తున్నాయని,ఈ క్రమంలోనే ఆర్గనైజర్లుగా పిలవబడే మధ్య వర్తులు రైతుల,ను పలు రకాలుగా అన్యాయంగా దోపిడీకి గురి చేస్తూ పలు,రకాల మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్యాకెట్ పై,ఇచ్చిన రేటు నుండి కమిషన్ పేరిట,తరుగుదల పేరిట, వడ్డీల రూపంగా,జి.ఓ.టి.గ్రో,అవుట్ టెస్ట్ పేరిట,రైతులను దోపిడీకి గురి చేస్తూ,పంట కాలం కలుపుకొని సుమారు 16,నెలల వరకు రైతులకు విత్తన పత్తిపై అమౌంటు ఇవ్వకుండా,అప్పటిదాకా పంటపై ఇచ్చిన అడ్వాన్స్,కు వడ్డీలను రైతుల నుండి ముక్కు పిండి వసూలు చేయడం అన్యాయమన్నారు.రైతులు ఆయా కంపెనీల ఫౌండేషన్ సీడ్,ను ఆర్గనైజర్ల ద్వారా తీసుకుని జూన్ మొదటి వారంలో పంటను వేస్తే సుమారు ఆరు నెలల తర్వాత డిసెంబర్ నేల,వచ్చేసరికి చేతికి వచ్చిన పంటను నేరుగా కంపెనీలకు కాకుండా ఆర్గనైజర్ల చేతిలోకి అనగా సీడ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలో అప్పచెబుతున్నారు. అక్కడ జిన్నింగ్ ప్రక్రియ నిర్వహించి కేజీ విత్తనాలను పాకెట్లు,గా చేసి కంపెనీలకు పంపగా ఆయా కంపెనీలు,జి.ఓ.టి.గ్రో,అవుట్ టెస్ట్ ప్రక్రియను నిర్వహించి, జి.ఓ.టి ఫలితాల్లో ఆయా కంపెనీల నిర్దేశిత ఉత్తీర్ణత శాతం ప్రకారం పాస్ అయినా రైతులకు పేమెంట్ ఇవ్వకుండా మోసం చేస్తున్నారు వాస్తవానికి, జి.ఓ.టి.పరీక్షను నిర్వహించడానికి సుమారు రెండు నెలల కంటే ఎక్కువ సమయం పట్టదు,కానీ ఆర్గనైజర్లు,జీ.ఓ.టీ ఫలితాలను వెల్లడించకుండా,వచ్చే పంటకాలం జూన్ వరకు అమౌంట్ ఇవ్వకుండా,అప్పటిదాకా పంటపై ఇచ్చిన అడ్వాన్స్ కు వడ్డీల రూపంలో వసూలు చేస్తూ రైతులను అనేక రకాలుగా దోపిడీ చేసి మోసానికి గురి చేస్తున్నారని తెలిపారు.రైతులను అనేక రకాలుగా ఇబ్బందుల గురిచేసి భూములను బలవంతంగా లాక్కొని వారి పేరిట రిజిస్ట్రేషన్లు చేసుకుని డైవర్జనం చేస్తున్నారని అన్నారు.వెంటనే కంపెనీ మరియు ఆర్గనైజర్లు చేస్తున్న దోపిడీ మోసాలపై చర్యలు తీసుకొని రైతుకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,జిల్లా కార్యదర్శి లవన్న,జిల్లా నాయకులు రంగస్వామి,ధరూర్,మల్దకల్,గట్టు మండలాల అధ్యక్షులు నెట్టెంపాడు గోవిందు,విష్ణు,బలరాం నాయుడు, మండల ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్, మరియు రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతే రాజు,విత్తనంతోనూ, భూమితోనూ ఒక్కటైన అన్నదాతకు,చట్టబద్ధ రక్షణ భరోసా






**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 13:** జోగులాంబ గద్వాల జిల్లా,రైతులు ఎదుర్కొంటున్న పత్తి విత్తనాల సమస్యలకు,శాశ్వత పరిష్కారంగా కంపెనీలపై,నియంత్రణతో పాటు రైతుల హక్కులను బలపరిచే కొత్త విత్తన చట్టం త్వరలో అమలులోకి రానుందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్,బి.యం. సంతోష్ అధ్యక్షతన విత్తన పత్తి పంటకు,సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించేందుకు,సమస్య పరిష్కారానికి అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు,రైతుల ప్రతినిధులు,సీడ్ ఆర్గనైజర్స్, కంపెనీల ప్రతినిధులు వారి వారి అభిప్రాయాలు కమిషన్,కు వివరించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్,ఎం. కోదండ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో రైతులు శ్రమతో సాగు చేస్తున్న పత్తి పంట దేశీయంగా మాత్రమే కాకుండా చైనా వంటి దేశాలకు పోటీ ఇవ్వగల స్థాయిలో ఉందని,ఇది రాష్ట్ర గర్వకారణమని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు పలు పథకాలు,కొత్త విధానాలను అమలు చేస్తుండటం రైతుల సంక్షేమానికి నిదర్శనమని అన్నారు.గద్వాల,లో పత్తి విత్తనాల సమస్యలు తీవ్రంగా ఉండటంతో,కమిషన్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల సమస్యలు నేరుగా తెలుసుకోవడానికి ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు.రైతులు పత్తి విత్తనాలు ఫెయిల్,అధిక వడ్డీ రేట్లతో అప్పుల్లో కూరుకుపోతూ ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి తీవ్రంగా బాధించేదిగా ఉందని తెలిపారు.రైతుల శాశ్వత రక్షణ కోసం కొత్త విత్తన చట్టాన్ని ప్రభుత్వం 15,20 రోజుల్లో తీసుకురాబోతుందని,ఇది విత్తన కంపెనీల,పై నియంత్రణతో పాటు రైతుల హక్కులకు రక్షణ కల్పించనుందని చెప్పారు.గతంలో ధరణి చట్టం వల్ల భూముల సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం భూ,భారతి చట్టం ద్వారా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకువచ్చిందని,ఇదే విధంగా విత్తన చట్టం కూడా రైతులకు మేలు చేసే విధంగా రూపొందించబడుతోందని తెలిపారు. కంపెనీల నుంచి స్పష్టమైన డేటాను సేకరించి,ఫెయిల్యూర్ అయిన విత్తనాలపై పూర్తి నివేదిక సమర్పిస్తామని తెలిపారు.మనీ లెండింగ్ యాక్ట్, ఒప్పందాలపై స్పష్టత కోసం ఎస్ఓపీ తయారుచేసి తగిన చర్యలు తీసుకుంటామని,రైతుల శ్రేయస్సే లక్ష్యంగా అన్ని విధాలుగా కృషి చేస్తామని అన్నారు. అనంతరం కమిషన్ చైర్మన్ వివిధ సమస్యలపై బాధితుల సమస్యల పరిష్కారంపై వినతి పత్రాలను సేకరించారు.అంతకు ముందు పుటన్‌పల్లి గ్రామంలో పత్తి విత్తనాల పంటలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,ఆర్డీఓ అలివేలు కమిటీ సభ్యులు రాములు నాయక్, సునీల్ కుమార్,రాంరెడ్డి గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, కేవీ.నర్సింహా రెడ్డి ,మారికంటి భవాని,అలంపూర్ మాజీ శాసన సభ్యులు సంపత్ కుమార్,జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ జిల్లా అధికారులు,సీడ్ పత్తి ఆర్గనైజర్లు,కంపెనీ ప్రతినిధులు రైతులు,రైతు సంఘాలు ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటుకు మరో అవార్డు







**అక్షర వేదం/జైపూర్ జూన్ 13:** సింగరేణి సంస్థ సీఎండి ఎన్. బలరాం ప్రత్యేక చొరవతో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ దినదినాభివృద్ధి చెందుతుంది. తేది 13.06.2025 రోజున న్యూఢిల్లీలోని రాడిసన్ బ్లూ హోటల్లో గ్రీన్ టెక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన 24వ గ్లోబల్ గ్రీన్ టెక్ ఎన్విరాన్మెంట్ అండ్ సస్టైనబిలిటీ అవార్డు- 2025 వేడుకలలో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌కి గ్లోబల్ గ్రీన్ టెక్ ఎన్విరాన్మెంట్ అండ్ సస్టైనబిలిటీ అవార్డు లభించింది. ఈ అవార్డుతో కలిపి సింగరేణి పవర్ ప్లాంట్ ఇప్పటివరకు వివిధ కేటగిరీలలో సాధించిన అవార్డుల సంఖ్య 50 కి చేరుకుంది. సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ మాట్లాడుతూ ఈ అవార్డు సింగరేణి పర్యావరణహిత చర్యలకు గుర్తింపు వంటిదని, సింగరేణి సంస్థ ఈ స్ఫూర్తితో తన పర్యావరణ చర్యలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ ముందుకు పోతుందని తెలియజేస్తూ, అవార్డు రావడం పట్ల తన హర్షం వ్యక్తం చేసారు.ఈ అవార్డు రావడం పట్ల సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి సత్యనారాయణ రావు హర్షం వ్యక్తం చేస్తూ, ఉద్యోగులను అభినందించడం జరిగింది. కాలుష్య నివారణ చర్యల్లో భాగంగా ఎస్టిపిపిలో ఆవరణలో ప్లాంటేషన్ చేపట్టామని, ఎఫ్జిడి ప్లాంటు నిర్మాణం చేపడుతున్నామని, కర్బన ఉద్గారాలను తగ్గించడానికి మిథనాల్ ప్లాంటును ఏర్పాటు చేసుకున్నామని అతి త్వరలో దీనిని వినియోగం లోకి తీసుకోస్తున్నమన్నారు. జిఎం ఎస్టిపిపి కే శ్రీనివాసులు మాట్లాడుతూ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో కాలుష్యాన్ని అరికట్టడం కోసం ఉపయోగిస్తున్న సాంకేతికత, వాడుతున్న పరికరాలు, తీసుకుంటున్న చర్యలకు గాను ఈ అవార్డు లభించిందని తెలియజేస్తూ, ప్లాంటు లో పని చేస్తున్న ఉద్యోగులను అభినందిస్తూ, ఈ అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేసారు.ఈడి ఎస్టిపిపి సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ సీఎండీ ఎన్. బలరామ్ దిశా నిర్దేశంలో, మన డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి సత్యనారాయణ పవర్ ప్లాంట్ పట్ల ప్రత్యేక శ్రద్ధ, కృషి వలన అభివృద్ధి పథంలో నడుస్తున్నదని, ప్లాంటు అతి తక్కువ కాలంలో 50 అవార్డులు సాధించడం చాలా గొప్ప విషయమని తెలియజేశారు. అత్యుత్తమ పవర్ జనరేషన్ సాధిస్తున్నందుకు ఎఫిసిఎంట్ పవర్ జనరేషన్ అవార్డులు, 100 శాతం యాష్ ఉపయోగిస్తున్నందుకు యాష్ యుటిలైజేషన్ అవార్డులు , ఎన్విరాన్మెంట్ కేటగిరిలో తీసుకుంటున్న చర్యలకు ఎన్విరాన్మెంట్ అండ్ సస్టైనబిలిటీ అవార్డులు , అతి తక్కువ వాటర్ ఉపయోగిస్తూ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నందుకు బెస్ట్ వాటర్ యుటలైజేషన్ అవార్డులు , రక్షణ చర్యలకు సేఫ్టీ అవార్డులు అంతే కాకుండా లీడర్షిప్ అవార్డులు, బిజినెస్ , లీడర్షిప్ ఎక్సలెన్స్ అవార్డులు వంటివి వివిధ విభాగాలలో మొత్తం కలిపి 50 అవార్డులు సాధించడం చాలా సంతోషించ దగ్గ విషయమని అన్నారు. ఈ అవార్డుని గ్రీన్ టెక్ ఫౌండేషన్ చైర్మన్ , సిఈవో కమలేశ్వర్ శరన్ చేతుల మీదుగా ప్లాంట్ ఈడి సిహెచ్ చిరంజీవి, డిజిఎం (ఎన్విరాన్మెంట్) వాసుదేవ మూర్తి అందుకోవడం జరిగింది.





# గ్రామదేవతల ప్రాణ ప్రతిష్ట

**అక్షర వేదం/రాయికల్ జూన్ 13:** తాట్లవాయి గ్రామంలో అన్ని కుల సంఘాల ఆధ్వర్యం డీజే దాప్పు చెప్పుల్ల నడుమ ఘనంగా గ్రామ దేవత అయినా ఈ మహాలక్ష్మి. 5 చేతుల పోచమ్మ అరెల్లి నాయకురాలు అమ్మవార్ల ప్రతిష్ట చేసిప్రతి ఇంటి నుండీ బోనాల పండగ నిర్వహించడం జరిగింది ఈ ఇట్టి విగ్రహ దాతలు మేడం సత్తయ్య చిట్యాల గంగాధర్ రంజిత్ గార్లను గ్రామస్తులు అభినందించారు కార్యక్రమం అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు రాజేందర్. తిరుపతి. తిరుపతి. అజయ్. గంగారాం.గంగాధర్. శ్రీనివాస్. శెంకర్ గ్రామప్రజలు. మహిపాల్. శ్రీనివాస్ సత్యం సురేష్. గంగాధర్. మహేష్.అంజిత్ రాజు చెంద్రయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు

# బస్టాండ్‌లో మాత శిశు గది షి రూమ్ శాశ్వతం




**అక్షర వేదం/కాళేశ్వరం, జూన్ 13 :** సరస్వతి పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం తాత్కాలిక బస్టాండ్‌లో షీ రూమ్ (సానిటరీ హైజిన్ ఎంపవర్ మెంట్), మాతా శిశు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సరస్వతి పుష్కరాలకు కాళేశ్వరం వచ్చే మహిళలు, బాలింతల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన షీ, మాతా శిశు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు కాళేశ్వరంలోని శాశ్వత బస్ స్టాండ్ కు మార్చినట్లు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తెలిపారు.ఈ మేరకు ఆయన శుక్రవారం బస్ స్టాండ్‌లో షీ, మాతా శిశు కేంద్రం ఏర్పాటుపై ఒక ప్రకటన జారీ చేశారు. కాళేశ్వరం వచ్చే మహిళలకు బస్ స్టాండ్ లో షీ, మాతా శిశు కేంద్రం రూములు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. షీ రూమును, బ్రెస్ట్ ఫీడింగ్ కేంద్రాన్ని మహిళలు, పాలిచ్చే తల్లులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

# అన్నారం యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**- యూత్ అధ్యక్షుడు పంచిక మహేష్**



**అక్షర వేదం/మహదేవపూర్ , జూన్13:** ఈరోజు మహదేవపూర్ మండలం అన్నారం గ్రామంలో మాజీ సర్పంచ్ పానం రాజబాబు చిన్నమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో యూత్ సహాయంగా రైస్ బ్యాగ్,నూనె క్యాన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబానికి మా యూత్ ఎప్పుడు మీకు అండగా ఉంటుందని వారికి మనోధైర్యాన్ని కల్పించి యూత్ ఎప్పుడు మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు పంచిక మహేష్, వైస్ ప్రెసిడెంట్ బోగి దేవరాజ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నీర్ల ప్రభాకర్, కార్యదర్శి మంచినీళ్ల శ్రీకాంత్,కార్యదర్శి నల్ల భూగ శశి కుమార్,యూత్ రిపోర్టర్ కోరితే రవితేజ,బోగిరి మహేష్. ఎస్ డి సల్మాన్, ఉదయ్ రాజు తదితరులు పాల్గొన్నారు



# అంగన్వాడి బడిబాట కార్యక్రమం

అక్షర వేదం/మహ ముత్తారం, జూన్ 13: మహాముత్తారం మండలంలోని యత్నాగారం గ్రామంలో అంగన్వాడీ టీచర్ స్వరూప ఆధ్వర్యంలో సిడిపిఓ రాధిక, సూపర్వైజర్ నాగమణి ఆదేశాల మేరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యత్నాగారం అంగన్వాడి విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



అక్షర వేదం/మహా ముత్తారం,జూన్ 13: మండలంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పర్యటిస్తూ పలు కుటుంబాలను పరామర్శించారు. నర్సింగ పూర్ గ్రామంలో కరెడ్ల సాంబయ్య మరణించగ వారి కుటుంబాన్ని కోనంపేట గ్రామంలో మడప సమ్మయ్య భార్య సారక్క మరణించగా వారి కుటుంబాన్ని మరియు మహాముత్తారం గ్రామంలో మాజీ సర్పంచ్ గావిడి సమ్మయ్య మరియు కట్ల పోచయ్య లు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను, కొర్లకుంటలో పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించిన ప్రభుత్వం



అక్షర వేదం/మంథని:జూన్13: మంథని బాలికల ఉన్నత పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని విశాలమైన తరగతి గదులతో పాటు,ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్, ఇంటరాక్టివ్ పానల్ బోర్డు ల ద్వారా బోధన రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని ఎలాంటి ఒత్తిడి ఆందోళన లేని స్వేచ్ఛాయుత వాతావరణంలో అభ్యసన ఉంటుందన్నారు. కావున తల్లిదండ్రులు మీ పిల్లలను చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సూదాడి సుమలత తెలియజేశారు.ఇదే పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న దొంతుల కుమార్ తన కుమార్తెను ఇదే పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచినందుకు పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.ప్రైవేట్ పాఠశాల నుండి మంథని బాలికల ఉన్నత పాఠశాలలో చేరిన విద్యార్థుల కు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు స్వాగతం పలికి చేరిక పత్రాలను అందజేశారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా జూన్ 13: తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఐ.డి.ఓ.సి లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల, రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె. వీరబ్రహ్మచారీ లతో కలిసి యోగా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, ఇది శారీరక మానసిక సంక్షేమానికి తోడ్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ డిపార్ట్మెంట్ ప్రోగ్రామ్ మేనేజర్ శ్రావణ్ కుమార్,డి వై ఎస్ ఓ జ్యోతి యోగా ఇన్స్ట్రక్టర్ డా”హేమా సుందర్,కమల్, పావని, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# భూభారతిలో నైనా రైతుల కష్టాలు తీరుతాయని గంపెడు ఆశతో ఎదురుచూపు



అక్షర వేదం/కోటపల్లి జూన్ 13: మంచిర్యాల జిల్లా కోటపల్లి మండల సర్వాయిపేట గ్రామ రైతుల ఆవేదన గత 50 ఏళ్లుగా ఎదురుచూస్తున్న భూమి సమస్య దాదాపు 300 ఎకరాలు ఈరోజు భూభారతి లో పరిష్కారం కొరకు గ్రామ ప్రజలందరూ గ్రామసభలో రెవెన్యూ శాఖ వారికి దరఖాస్తు చేసుకున్నారు వారికి ఇంతవరకు రైతు బంధు రైతు బీమా రాలేదు బ్యాంకులో లోను కాస్తు లో ఉండి 2018 వరకు 2019 వరకు తీసుకున్నారు. 2020 సంవత్సరం నుండి ఆ లోను కూడా ఇవ్వడం లేదు. ఆ లోన్లకు వడ్డీలు కట్టి రెన్యువల్ చేసుకునే అవకాశం లేక నానా అవస్థలు పడుతున్న సర్వాయిపేట రైతుల గోస ఈ భూభారతిలో తీరేనా కోటపల్లి మండల తహసిల్దార్ తీర్పు రైతులకు అనుకూలంగా ఇచ్చిన ఆర్డీవో కోర్టులో ఉండగా అప్పటి గవర్నమెంటు ధరణి నీ తెచ్చుట వలన ఆర్డీవో కోర్టులో తీర్పు ఇయ్యలేక అప్పటి కలెక్టర్ ట్రిబ్యునల్ కు రావడం జరిగింది. నా దగ్గరికి ఈ భూమి సమస్య వచ్చే వరకు లేట్ అయింది నేను ఏమి చేయలేను. హైకోర్టుకు వెళ్లాలని సూచించిన అప్పటి కలెక్టర్ అమ్మ రైతుల వద్ద డబ్బులు లేక హైకోర్టుకు వెళ్లలేక సమస్య పరిష్కారం గాక మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన భూభారతిలో నైనా సర్వాయిపేట రైతుల కష్టాలు తీరుతాయని గంపడాశతో ఈరోజు ప్రజలందరూ కలిసి దరఖాస్తు చేసుకున్నారు ప్రస్తుత జిల్లా కలెక్టర్, ఆర్డిఓ ఈ సమస్యపై స్పష్టమైన అవగాహన ఉన్నందున పరిష్కారమైతదని సర్వాయిపేట రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు. వీరికి న్యాయం జరగాలని ఆ దేవున్ని కోరుకుంటాము మంత్రి సురేఖ మాజీ ఎంపీపీ కోటపల్లి.

# 15న యానాదుల ఆత్మగౌరవ సభ



అక్షర వేదం/తార్నాక: తెలంగాణ రాష్ట్రంలో 20 వేల పైగా ఉన్న యానాదుల సంక్షేమం అభివృద్ధి ఐక్యత కోసం యానాదుల ఆత్మగౌరవ సభ ఈ నెల 15న తార్నాక మెట్టుగూడ రైల్వే ఆఫీసర్స్ క్లబ్లో నిర్వహిస్తున్నామని తెలంగాణ స్టేట్ యానాది స్ (గిరిజన) వెల్ఫేర్ అసోసియేషన్ పేర్కొంది. ఈ మేరకు శుక్రవారం మల్లాపూర్ లోని అసోసియేషన్ కార్యాలయంలో అ సంస్థ ప్రతినిధులు సాంబశివరావు, చిన్న శేషాద్రి, శ్రీనివాసులు హాజరై యానాదుల ఆత్మగౌరవ సభ పోస్టర్ను ఆవిష్కరించి మాట్లాడారు. యానాదుల సంక్షేమం కోసం అసోసియేషన్ పాటుపడుతుందని తెలిపారు. దీనిలో భాగంగా 15న ఆదివారం సభతో పాటు జనరల్ బాడీ మీటింగ్, ఫ్యామిలీ గెట్ టుగెదర్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షెడ్యూల్ ట్రైబల్స్ నేషనల్ కమిషన్ మెంబర్ హుస్సేన్, ఐఏఎస్ అధికారులు ఈ శ్రీధర్, ఏ సారథి, షెడ్యూల్ షెడ్యూల్ ట్రైబ్స్ ప్రతినిధి ఆంజనేయులు హాజరవుతున్నారని చెప్పారు. సంక్షేమం కోరే యానాదులు ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు రమణ పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల నందు అక్షర అభ్యాసం కార్యక్రమం



అక్షర వేదం/మల్దకల్/గద్వాల/జూన్ 13: గద్వాల నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో,గల ప్రాథమిక పాఠశాలలో నేడు ఒకటవ తరగతిలో చేరిన చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం,అత్యంత వైభవంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా చిన్నారులకు తొలి విద్యాభ్యాసం,ప్రారంభం అవుతున్న సందర్భంగా ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు,తల్లి దండ్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు.పిల్లలకు మొదటిసారి హత్తుగా అక్షరాలు పలికించుతూ “స్కూల్ అంటే దేవాలయం లాంటిది”అనే సందేశాన్ని అందించారు. ప్రధానోపాధ్యాయులు నల్లన్న మాట్లాడుతూ,పిల్లలకు మూర్తిమత్వ భావాలు కల్పించడంలో పాఠశాల గురువుల పాత్ర అత్యంత కీలకమైనది.చిన్ననాటి అలవాట్లే పెద్ద జీవితానికి బేస్ అవుతాయి.అని వివరించారు. ఉపాధ్యాయులు బుచ్చన్న మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం నిర్వహించే అక్షరాభ్యాస కార్యక్రమం, వల్ల పిల్లల్లో సృజనాత్మకత,నేర్చుకునే తపన పెరుగుతుంది.ఇది వారి జీవితానికి మంచి ఆరంభం, అని తెలిపారు.అంగన్వాడీ టీచర్లు వెంకటేశ్వరమ్మ,సువర్ణమ్మ మాట్లాడుతూ,చిన్న శిశువుల,కు అంగన్వాడీ కేంద్రాల ద్వారానే మూర్తిమత్వ భావాలు అలవాటయ్యేలా మేము శ్రద్ధ తీసుకుంటున్నాం,అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నల్లన్న,బుచ్చన్న,అరుణకుమారి, అంగన్వాడీ టీచర్లు,చిన్నారుల తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలతో చెలగాటం..!

● విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కట్ట కూలిపోనుందనే భయంతో రైతు ఆంజనేయులు ఆవేదన



అక్షర వేదం/మల్దకల్/ గద్వాల్/జూన్ 13: మల్దకల్ మండల కేంద్రానికి చెందిన వడ్డెమ్ బాయి ఆంజనేయులు తన పంట పొలంలోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కట్ట వర్షాల కారణంగా ఎప్పుడెప్పుడు కూలిపోతుందోననే భయంతో జీవరిత్యం సాగిస్తున్నట్లు కన్నీటి కథ వినిపించారు. సర్వే నెం. 134 పరిధిలో ఉన్న ఈ ట్రాన్స్ఫార్మర్ దెబ్బతిన్న స్థంభంపై నిలిచుండటం వల్ల ఎటు చూసినా ప్రమాదమే పొంచి ఉందని, పొలంలోకి అడుగు పెట్టాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తోందని వాపోయారు.ఈ సమస్యను పలు మార్లు విద్యుత్ శాఖ అధికారులకు తెలుపినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. “పంటల్ని కాపాడుకోవాలంటే ముందుగా ప్రాణాలు కాపాడుకోవాల్సిన పరిస్థితి. ప్రభుత్వం ఎప్పటికైనా స్పందిస్తుందో లేదో భయంగా ఉంది” అంటూ కన్నీరు మున్నీరు అయ్యారు.తక్షణమే స్పందించి నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కట్ట ఏర్పాటు చేసి తమకు న్యాయం చేయాలని ఆయన మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు. వర్షాకాలం ముంచుకొస్తున్న తరుణంలో సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు

# ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం

● క్యాన్సర్‌తో బాధపడుతున్న మధ్యాహ్న భోజన కార్మికురాలుకు ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం ● దాతలు ప్రభుత్వం సహకరించి ఆదుకొని ప్రాణబిక్ష పెట్టాలని కుబుంబ సభ్యుల వేడుకోలు...



అక్షర వేదం/రాయికల్ జూన్ 13: రాయికల్ మండలం ఇటిక్యాల ఉన్నత పాఠశాల లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికురాలు పడాల శాంతమ్మ (50) క్యాన్సర్ వ్యాధి బారినపడడంతో ఇటిక్యాల ఉన్నత పాఠశాల ప్రస్తుత, పూర్వ ఉపాధ్యాయులు, కొందరు గ్రామపెద్దలు కలిసి చెరో వెయ్యి చొప్పున 21 మంది ఇరవై ఒక్క వేల రూపాయలు నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, ఆర్,యు.పి.పి. రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, పి.ఆర్.టి.యు రాష్ట్ర కార్యదర్శి గాజంగి రాజేశం, ఎద్దండి రమేష్, స్వర్ణలత, శ్రీలత, నీరజ, నాగలక్ష్మి ఉపాధ్యాయ బృందం పేషెంట్ కు అందజేశారు. కరీంనగర్ సుశ్రుత హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం చేరడంతో ఇప్పటికే మూడు సార్లు ఆపరేషన్ చేసారు. 4 లక్షల వరకు ఖర్చు కావడం తో అప్పులు చేసి ఆ డబ్బులు చెల్లించారు. ఈ ఆపరేషన్ లు సక్సెస్ కాకపోవడంతో పేషెంట్ ప్రాణాపాయ స్థితిలో ఉన్నది. హైదరాబాద్ కు పోయి చికిత్స పొందితే బ్రతికే అవకాశం వుందని డాక్టర్ లు సూచిస్తున్నారు. హైదరాబాద్ పోతే మరో ఐదారు లక్షలకు పైగా ఖర్చు అవుతుందనడంతో డబ్బులు లేక, అప్పులు దొరకక కుటుంబికులు రోదిస్తున్నారు. దాతలు, ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఎవరైనా దాతలు స్పందించేవారు 9000938490 కు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా డబ్బులు పంపి ప్రాణబిక్ష పెట్టగలరని కోరుతున్నారు.

# ప్రీస్కూల్ విద్యతో పాటు పోషకాహారాన్ని అందిస్తున్న అంగన్వాడి సెంటర్లకు చిన్నారులను పంపించండి: ధర్మపురి సిడిపిఓ వాణిశ్రీ



అక్షర వేదం/జగిత్యాల ( బీర్పూర్) జూన్ 13:ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ఫ్రీ స్కూల్ విద్యుత్ తో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నటువంటి అంగన్వాడి కేంద్రాలకు చిన్నారులను పంపించాలని ధర్మపురి సిడిపిఓ వాణిశ్రీ పిలుపునిచ్చారు. శుక్రవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ధర్మపురి ప్రాజెక్ట్ సిడిపిఓ వాణిశ్రీ ఆధ్వర్యంలో తుంగూరు అంగన్వాడి సెంటర్స్ లో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాసిడిపిఓ వాణిశ్రీ మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల లోపు విద్యార్థులకు ప్రీస్కూల్ విద్యా విధానం ద్వారా పిల్లలకు 80% వారి బ్రెయిన్ డెవలప్ అవుతుందనీ తెలియజేశారు.రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలని అంగన్వాడీ కేంద్రాలకు అలవాటు చేయాలని మదర్స్ ని కోరారు. అనంతరం సూపర్వైజర్ శైలజ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ సమయపాలన పాటిస్తూ తల్లుల యొక్క సలహాలను కూడా తీసుకొని వారు అంగన్వాడి సెంటర్లో పరిశుభ్రతను పాటిస్తూ ప్రీస్కూల్ పిల్లల సంఖ్య పెంచుకునేందుకు పిల్లల అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు .పూర్వ ప్రాథమిక విద్యలో ఉన్నటువంటి సిలబస్ లో వున్న అంశాల గురించి వివరించారు. ప్రీస్కూల్ గురించి కొద్దిగా తెలుసుకున్న తల్లులందరూ తప్పకుండా అంగన్వాడి సెంటర్లకి మా పిల్లలందరినీ పంపిస్తామని వాళు తీర్మానం చేసుకున్నారు. ప్రైవేట్ స్కూల్లో పిల్లలకు చాలా రకాల ఇబ్బందులు అవుతున్నాయని వాళు చెప్పారు. కొత్తగా నమోదు అయిన పిల్లలకు అందరికీ అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులందరూ చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఇందులో పాల్గొన్నవారు .ఎంఈఓ నాగభూషణం , స్కూల్ టీచర్స్ హేమలత,రజిత, జనార్ధన్,నారాయణరెడ్డి, అక్షయ్ ,వివో సభ్యులు, అంగన్వాడీ టీచర్స్ రమ, లక్ష్మి,, విజయలక్ష్మి ,పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టమధు మాటలను తిప్పి కొట్టిన మాజీ సర్పంచ్



అక్షర వేదం/కాటారం, జూన్ 13: మండలంలోని గురువారం రోజున పుట్ట మధుకర్ పెట్టిన ప్రెస్ మీట్ బదులుగా కౌంటర్ గా ఇచ్చిన ఐలినేని నవీన్ రావ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవరాంపల్లి(రేగులగూడెం) మాజీ సర్పంచ్ సర్గీయ శ్రీపాదరావుతో మొదలైన మా రాజకీయ ప్రస్థానంలో నేటి శ్రీధర్ బాబు వరకు మేము కాంగ్రెస్ పార్టీలో ఉన్నాము ఉంటాం కూడా అన్నారు.కాంగ్రెస్ పార్టీలో పదవుల కంటే ముఖ్యం ప్రజల కోసం పార్టీ కోసం పని చేయడం ముఖ్యంఆలా మా నాయకులు ప్రజల కోసం పని చేస్తుండు కాబట్టే మా నాయకుడు శ్రీధర్ బాబు కి కాంగ్రెస్ పార్టీ 6సార్లూ టికెట్ ఇచ్చింది 5సార్లూ ప్రజలు గెలిపించారు.కాంగ్రెస్ పార్టీలో శ్రీపాద రావు శ్రీధర్ బాబు నాయకత్వం లో పని చేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులం మా పదవులంటే వారు చేసే అభివృద్ధిని చూసి ఆనందపడుతున్నాం పుట్ట మధుకి ఒకటే చెప్పుతున్నా మా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల పదవుల గురించి నీకు అవసరం లేదు వచ్చే అసెంబ్లీ కీ మీ పార్టీ మీకు టికెట్ ఇస్తదో లేదో తెలుసుకోండి మీరున్న పార్టీ మీకు టికెట్ ఇవ్వకుంటే మీ భవిష్యత్తు కార్యాచరణ ఏంటో ముందు తెలుసుకోండి అన్నారు. ప్రజలు మిమ్మల్ని రిజెక్ట్ చేసిన ప్రతిసారి మీకు మీరే ప్రజల కోసం పోరాడుతున్న ప్రజల్ని చైతన్యం చేస్తున్న అని చెప్పుకుంటూ తిరగడానికి మీకు కొంచమైనా ఉండాలి కదా అన్నారు. క్రమశిక్షణ కల్గిన కార్యకర్తలుగా పార్టీలో దశబ్దలుగా పని చేసుకుంటూ వస్తున్నాం నీలాగా ఊసరవెల్లి లా పార్టీ మారలేదు నీతిగా నిజాయితీగా ఉంటే బానిసలు అంటావా మీకు ప్రజలు అవకాశం ఇచ్చిన ప్రతిసారీ మంథని ప్రాంతాన్ని రక్తపు మరకలతో రాసిన చరిత్ర మీది మీరా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బానిసలూ అనేది ప్రజలు నిన్ను ఎన్నిసార్లు చిదరించుకున్న ఇక్కడే తిరుగుతున్నావు అంటే నువ్వు అసలైన పెద్ద బానిసవు అని అన్నారు.

# గంజాయి కేసులో ఐదుగురు నిందితులు అరెస్ట్

● ప్రధాన నిందితుడు వేముల జాన్ అతని అనుచరులు అరెస్ట్: ఘట్కేసర్ ఎక్సైజ్ సీఐ రవి



అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి,ఘట్కేసర్, నారపల్లి,జూన్13: ఘట్కేసర్ ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం నాడు విశ్వాసనీయ సమాచారం మేరకు మల్కాజ్గిరి ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్ అదేశాలు మేరకు మల్కాజ్గిరి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో ఘట్కేసర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గంజాయి కి సంబంధించి వివిధ ప్రాంతాలలో సోదాలు చేయడం జరిగింది ఈ సోదాల్లో ఐదుగురు నిందితులు పట్టుపడ్డారని సిఐ రవి తెలిపారు. అరెస్టు అయిన నిందితులు: A1) వేముల జాన్ బనియన్ S/o వేముల శివానంద రావు, వయస్స(29) A2) ఆథవ మోహన్ వెంకట్ S/o అథవ నాగేశ్వర్ రావు,వయసు(29) A3) మనీష్ ఉధ్యాయ్ S/o నిరంకర్ ఉపాధ్యాయ్, వయస్సు (26)A4) జూపల్లి రవితేజ S/o జూపల్లి అశోక్, వయస్సు (27) A5) దాసరి విశాల్ S/o దాసరి బాల్ రాజ్, వయస్సు (21) వీరి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వస్తువులు:(10.440) కేజీల పొడి గంజాయి ఒక కారు రెండు బైకులు ఐదు సెల్ ఫోన్లు ను సీజ్ చేయడం జరిగింది కేసు నమోదు చేసి రిమాండ్ తరలించామని పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో సీఐ రవి, ఎస్సై నందిని, సంగీత, సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు



అక్షర వేదం/మంథని:జూన్ 13: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.బిఆర్ఎస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేసినటువంటి ఆరోపణలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు.శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా ఉంటే చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారన్నారు.యువ సేవకుడుశ్రీను బాబు,అన్న ప్రజా నాయకుడు ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు చేదోడు వాదోడుగా ఉంటూ ఈ ప్రాంత ప్రజల కష్ట,నష్టాల్లో పాలు పంచుకుంటూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారన్నారు.ఒక్క ఫోన్ తోటే ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తూ కార్యకర్తల్ని ఉత్సాహపరుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా ఉంటే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి వారికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా వారికి అవకాశం ఇవ్వడం జరిగింది.ఇది మా పార్టీ అంతర్గత వ్యవహారం దానిపైన కూడా నువ్వు రాజకీయం చేయడం సరికాదు.మీ పార్టీ హయంలో నువ్వు ఎమ్మెల్యేగా,నీ భార్య సర్పంచ్ గా మున్సిపల్ చైర్మన్ గా పుట్ట మధు జడ్పీ చైర్మన్ గా పదవులు పొందాలంటే అది దుద్దిల్ల కుటుంబం బిక్ష అని నువ్వు కృతజ్ఞత భావంతో ఉండాలన్నారు.ఆనాడు సర్పంచ్ గా మున్సిపల్ చైర్మన్ గా ఎస్సీ,ఎస్టీ బీసీకి ఎందుకు పదవులు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు.మీ పార్టీ హాయంలో కాలేశ్వరం ముక్తేశ్వర దేవాలయ చైర్మన్ గా ఓసి సామాజిక వర్గానికి చెందిన వారికి ఇవ్వడం జరిగింది.స్థానికేతరుడు కేసీఆర్ చుట్టానికి కాలేశ్వరం ముక్తేశ్వర దేవస్తాన చైర్మన్ ఇస్తే ఆనాడు నువ్వెందుకు ప్రశ్నించలేదు.ఇక్కడ ఉన్నటువంటి ఎస్సీ,ఎస్టీ బీసీలకు ఎందుకు కాలేశ్వరం ముక్తేశ్వర దేవస్థానం చైర్మన్ పదవి ఇప్పించలేదని వారు నిలదీశారు.ఎంతోమంది ఎస్సీ, ఎస్టీ,బీసీలను అణగదొక్కి వారిపై దాడులు చేసి నువ్వు ఇప్పుడు ఈ స్థాయికి వచ్చావన్నారు.నువ్వు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు.ముందు నీ పార్టీ వ్యవహారాలు చక్కదిద్దుకోమని హితవు పలికారు.ఇంకొకసారి శ్రీధర్ బాబు,శ్రీను బాబు గురించి మాట్లాడితే మా కాంగ్రెస్ నాయకులు ఎవరు ఊరుకోమని వారు హెచ్చరించారు.మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలు శివ,మండల యూత్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్,జిల్లా ప్రధాన కార్యదర్శి కూడుదుల వెంకన్న, ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్,మాజీ కౌన్సిలర్లు శ్రీపతి బానయ్య,వీకే రవి,నూకల బానయ్య,కాంగ్రెస్ నాయకులు సందీప్ మాజీ సర్పంచులు శ్రీనివాస్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అయిలి శ్రీనివాస్,జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి ఆరెల్లి కిరణ్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆర్ల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# నారపల్లిలో (రియల్) ఎస్టేట్ మోసం

● ప్లాట్ వివాదంపై పోలీసులకు ఫిర్యాదు




అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి, నారపల్లి,జూన్13: తనకు మాయ మాటలు చెప్పి వివాదాస్పద ప్లాట్ ను విక్రయించడంతోపాటు, తాను చెల్లించిన డబ్బులు రసీదు ఇవ్వకుండా కులం పేరుతో దూషించిన రియల్ ఎస్టేట్ వ్యాపారి పై చర్యలు తీసుకోవాలని వినోద్ కుమార్ అనే బాధితుడు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొర్రెముల సమీపంలో సర్వే నంబర్ 744 లో చేసిన వెంచర్లో గల 1358 నంబర్ ప్లాటును స్థానికంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే శ్రీనివాస్ రెడ్డి విక్రయించాడని తెలిపాడు. 200 గజాల ఈ ప్లాటును 30 లక్షల యాభై వేల రూపాయలకు అగ్రిమెంట్ కుదిరించుకొని కొనుగోలు చేశామని బాధితుడు తెలిపారు. అడ్వాన్స్ లో భాగంగా మొదట 50వేల రూపాయలు చెల్లించామని తరువాత మొదటి వాయిదాలో రూ 7,16, 000 చెల్లించామని తెలిపాడు. అయితే శ్రీనివాస్ రెడ్డి విక్రయించిన ప్లాటు భూమి వివాదంలో ఉందని అక్కడ నిర్మాణాలు చేపట్టడానికి ప్రభుత్వం ఎటువంటి అనుమతులు ఇవ్వడం లేదని తెలిసిందని బాధితుడు చెప్పాడు. ఇదే విషయంపై తనకు ప్లాట్ విక్రయించిన శ్రీనివాస్ రెడ్డిని ప్రశ్నించగా తనపై దురుసుగా ప్రవర్తించడంతోపాటు కులం పేరుతో బూతులు తిడుతూ దాడికి ప్రయత్నించాడని ఆయన ఆరోపించాడు. ఈ ఘటనపై విచారణ జరిపి తాను చెల్లించిన డబ్బులు తిరిగి ఇప్పించడంతోపాటు తనపై దాడి చేసి కులం పేరుతో దూషించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను కోరారు. ఇందుకు సంబంధించి పూర్తి పత్రాలతో పోలీసులకు ఫిర్యాదు చేశానని వినోద్ కుమార్ తెలిపారు.



# నకిలీ విత్తనాలు నిషేధిత గడ్డి మందుల ముఠాను పట్టివేత

అక్షర వేదం/కాటారం, జూన్ 13: మహముత్తారం, కాటారం మండల గ్రామాలలో నకిలీ ప్రత్తి విత్తనాలను నిషేదిత గ్లైఫోసైట్ గడ్డి మందులను అమ్ముతున్న సమాచారం మేరకు అడవి ముత్తారం ఎస్ ఐ. పి మహేందర్ కుమార్ వారి సిబ్బందితో, మండల వ్యవసాయ అధికారి జి. అనూష సంయుక్తంగా రెండు మండలాలలో దాడులు నిర్వహించి, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా పత్తిపాడు మండలం ఘనీకపూడి గ్రామం, కు చెందిన, అచ్చ హన్మంతరావు తండ్రి పట్టాభి రామయ్య, వయస్సు 52 సంవత్సరాలు, కులం, కమ్మ, కాటారం మండలానికి చెందిన బొమ్మ సమ్మి రెడ్డి, తండ్రి సుబ్బా రెడ్డి, వయస్సు 55 సంవత్సరాలు, కులం: రెడ్డిగండ్ల, వృత్తి: లావణ్య ఎరువుల దుకాణం, కాటారం, కొయ్యూరు మండలం, పాత రుద్రారం గ్రామంకు చెందిన, జాడి సమ్మయ్య తండ్రి లచ్చయ్య, వయస్సు 32 సం.లు, కులం: ఎస్సి నేతకని, వృత్తి: వ్యవసాయం, మహా ముత్తారం మండలం నల్లగొండ మీనాజీపేట గ్రామానికి చెందిన చీర్ల సతీష్ తండ్రి బుచ్చిరెడ్డి, వయస్సు: 32 సం.లు, కులము రెడ్డి గాండ్ల, కాటారం గ్రామానికి చెందిన బొమ్మన వెంకటస్వామి తండ్రి లక్కిరెడ్డి, వయస్సు: 57 సం.లు, కులము: రెడ్డి గాండ్ల, కందుల కోటేశ్వర్ రావు తండ్రి సుబ్బయ్య, వయస్సు 60 సం.లు, కొత్తపల్లి గ్రామం, కాటారం మండలం అను వారి పైన కేసు నమోదు చేయడం జరిగినది మరియు వారి వద్ద నుండి సుమారు రూ. 5,06,250/- విలువ గల 202.5 కేజీల నకిలీ ప్రత్తి విత్తనాలను, సుమారు రూ. 1,20,000/- విలువ గల నిషేదిత 300 లీటర్ల గ్లైఫోసేట్ కలుపు మందును స్వాదిన పరచుకొని, మండల వ్యవసాయ అధికారి జి. అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది, అని సి ఐ కాటారం తెలియజేయునైనది, ఈ విధంగా ఎవరైనా నకిలీ ప్రత్తి విత్తనాలను కలిగి ఉన్న, అమ్ముతున్నారని తెలిసిన పోలీస్ వారికి సమాచారం ఇవ్వవలసిందిగా మరియు అట్టి వ్యక్తుల పైన చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటాము అని ఈ సందర్భంగా తెలియజేయడం అయినది.

# స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా జూన్ 13: హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు మూడు అంచెల్లో ఎంపిక విధానం ఉంటుందని జిల్లా యువజన క్రీడల అధికారి జ్యోతి నేడు ఒక ప్రకటనలో తెలి పారు. 2025-26 విద్యా సంవత్సరంకు గాను నాలుగవ తరగతిలో ప్రవేశానికి విద్యార్థినీ, విద్యార్థులు ఈ నెల 15 వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పాల్గొనుటకు అవకాశం ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఈనెల 16 నుంచి 19 వరకు మండల స్థాయి, 23 నుంచి 26 వరకు జిల్లా స్థాయి, జూలై 1 నుంచి 5 వరకు రాష్ట్ర స్థాయిలో ఎంపిక పోటీలు ఉంటాయని చెప్పారు. హకీంపేటలో 20 సీట్లు బాలికలకు, 20 సీట్లు బాలురకు, కరీంనగర్లో 20 సీట్లు బాలికలకు, 20 సీట్లు బాలురకు, ఆదిలాబాద్లో 20 సీట్లు బాలికలకు, 20 సీట్లు బాలురకు ఉండగా మొత్తం 120 సీట్ల భర్తీకి ఎంపికలు ఉంటాయని పేర్కొన్నారు. తేది.01-09-2016 నుంచి తేది. 30-08-2017 మధ్య జన్మించి 8 నుంచి 9 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు tgss.telangana.gov.in వెబ్సైట్లో వివ రాలు నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు డీవైఎస్వో జ్యోతి(94406 30681)ను సంప్రదించాలన్నారు.

# అసంక్రమణ వ్యాధులపై జిల్లా వైద్యాధికారి సమీక్ష

అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా జూన్ 13: శుక్రవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అసంక్రమణ వ్యాధులపై పనిచేస్తున్న నర్సింగ్ ఆఫీసర్ లతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరములు పైబడిన ప్రజలందరికీ రక్తపోటు, డయాబెటిక్ వ్యాధుల స్క్రీనింగ్ చేసి ఎవరైనా నిర్ధారించబడితే వారికి ప్రతి క్రమం తప్పకుండా మందులను వాడివ్వాలని పేర్కొంటూ, టెలి మానస్ కార్యక్రమంలో భాగంగా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా కౌన్సిలింగ్ చికిత్సలను అందించాలని తెలిపారు. అసంక్రమణ వ్యాధుల ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆబా కార్డులను విరివిగా జనరేట్ చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వరరావు జిల్లా ఉపమాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, ఎన్ హెచ్ ఎం డి డి ఎం సౌమిత్, సూపర్వైజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మహబాద్ జిల్లా 3వ మహాసభల లోగో ఆవిష్కరణ

అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా జూన్ 13: జూలై 5 6 తేదీల్లో కురవి మండల కేంద్రంలో జరిగే సిపిఐ జిల్లా 3వ మహాసభల "లోగో" ను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ఆవిష్కరించారు.కురవి మండల కేంద్రంలోనీ పార్టీ కార్యాలయంలో జిల్లా మహాసభల లోగో ను ఆవిష్కరించిన సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను విస్తరింప చేయడానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు,సంక్షేమ ఫలాలు పేదలకు అందే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవడానికి, చురుకైన నాయకత్వాన్ని ఎంపిక చేసుకోవడానికి జరిగే మహాసభలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుడమ వెంకన్న, దూది కట్ల సారయ్య, కన్నె వెంకన్న ,కలగూర నాగరాజు,ఇరుగు సుగుణ,నిలుగొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# విమాన ప్రమాద ఘటన దురదృష్టకరం

- మెడికల్ విద్యార్థులు చనిపోవడం చాలా బాధాకరం
- కాంగ్రెస్ పార్టీ నాయకుడు తుర్పాటి వెంకటేష్



అక్షర వేదం/షాద్ నగర్, జూన్ 13: అహ్మదాబాద్ లో కూలిన విమానం సంఘటన అత్యంత దిగ్భ్రాంతికరమని కాంగ్రెస్ పార్టీ నాయకులు తుర్పాటి వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. అహ్మదాబాద్‌లో 242 మందితో కూడిన ఎయిర్ ఇండియా విమానం బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ (విమానం ఏ1171) 232 మంది ప్రయాణికులతో బయలుదేరిందని, 5 నిముషాల లో వీరి విమానం కూలిపోడం దురదృష్టకమైన సంఘటనని వీరిలో 10 మంది సిబ్బంది ఉన్నారని మొత్తం 242 మంది మృత్యువాత పడ్డారని చెప్పారు. విమానంలో సాంకేతిక లోపాలతో ఈ ప్రమాద ఘటన జరిగి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. విమానం మెడికల్ కళాశాలపై దూసుకు వెళ్లడం మరింత బాధను కలిగించిందని 20 మంది మెడికో లు మృత్యువాత పడడం చాల దురదృష్టకరమైన ఘటన అని ఆయన అన్నారు.చనిపోయిన విమాన ప్రయాణికులతోపాటు మృతి చెందిన మెడికో లకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



అక్షర వేదం/రామన్నపేట జూన్ 13: రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలోని రఘురామ మినీ ఫంక్షన్ హాల్ నందు జరిగిన రాపోలు ఎల్లయ్య ఎల్లమ్మ కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలోటిఆర్ఎస్ నాయకులుమాజీ సర్పంచ్ (జనంపల్లి)పోషబోయిన మల్లేశం వెల్లంకి తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డితెలంగాణ ఉద్యమ నాయకులు టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఎస్కే చాంద్ సార్ మాజీ ఎంపీటీసీసాల్వేరు అశోక్ నాయకులు బద్దుల రమేష్ పి .మహేందర్ రెడ్డి ఎడ్ల .నరేందర్ రెడ్డి

# నిరుపేద కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సాయం

- అందించిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గర్దాస్ విక్రమ్



అక్షర వేదం/రామన్నపేట జూన్ 13: రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన గుర్రం నరసింహ- సునీత భార్యాభర్తలు ఒకే రోజు మరణించడం తో ఈరోజు (13/6/2025) దశదిన కార్యక్రమానికి హాజరై తల్లితండ్రు లను కోల్పోయిన చిన్నారులను బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఇంద్రపాలనగరం యువ నాయకులు గర్దాస్ విక్రమ్

# టిపిసిసి ఉపాధ్యక్షులు నమిండ్ల శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

అక్షర వేదం/కాజీపేట: టిపిసిసి ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన నమిండ్ల శ్రీనివాస్‌ను కాజీపేట మండలం 45 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరిగూడెం మాజీ సర్పంచ్ చిలుకూరి భాస్కర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముచ్చు సాంబయ్య, బత్తిని బాబు మరియు ఇల్లందుల సంతోష్, హన్మకొండ మండల ప్రధాన కార్యదర్శి హరి చందర్ పాల్గొన్నారు.

